


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక :10 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : శ్రీకాకుళం శుక్రవారం 23 జనవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 10 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : SRIKAKULAM FRI 23 JANUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




- కోట్ల జీవీఎంసీడ చిల్లర ఖర్చుకూ చేతులు జాపే దుస్థితి!
- ప్రజారోగ్య శాఖను పట్టిపీడిస్తున్న కాలం చెల్లిన వాహనాల భూతం
- పేరుకే కోట్ల ఆదాయండ పనికొచ్చే వాహనాలే కరవు
- 96 వార్డులు 10 జోన్లుడ క్షేత్రస్థాయిలో గందరగోళం
- ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న పాత వాహనాలు
- కొత్త వాహనాల కొటేషన్లు.. ఫైళ్లకే పరిమితం

**గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆదాయం అక్షరాల కోట్ల రూపాయల్లో ఉన్న మహాసంస్థ. కానీ అదే సంస్థ ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఖర్చుల విషయంలో మాత్రం చిత్తశుద్ధి కోల్పోయిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన శాఖలోనే నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని, కాలం చెల్లిన వాహనాలతోనే సేవలు కొనసాగించడం ద్వారా అధికారుల వైఖరి బహిర్గతమవుతోంది.** **బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి 22 :**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పేరుకే కోట్ల రూపాయల ఆదాయం ఉన్న మహా సంస్థ. కానీ ఖర్చు విషయానికి వచ్చేసరికి మాత్రం పేదోడిలా ప్రవర్తిస్తున్న తీరు అధికారుల పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేపుతోంది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రజారోగ్య శాఖ పరిస్థితి చూస్తే, జీవీఎంసీలో అసలు జబ్బే అక్కడే ఉందేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల జీవీఎంసీ పరిధిలోని 96 వార్డులను 10 జోన్లుగా విభజించారు. పాలన సులభతరం చేయాలన్న ఉద్దేశంతో చేసిన ఈ విభజన కాగితాలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఉద్యోగులు, ప్రజలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. కారణండ సానిటేషన్, మలేరియా విభాగాల్లో ఉపయోగిస్తున్న వాహనాల పరిస్థితి.

**సెల్లార్లకే పరిమితమవ్వాల్సిన వాహనాలుడ రోడ్లపై పరుగులు!**

కాలం చెల్లి, పూర్తిగా ఖండం అయిపోయిన వాహనాలను ఇప్పటికీ విధుల్లో వినియోగిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇవి వాడకానికి అర్హత కోల్పోయి ఉండాల్సిన వాహనాలు. కానీ అధికారుల నిర్లక్ష్యం, నిర్లిప్త వైఖరి వల్ల అవే వాహనాలు రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు దారితీస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

**కొత్త వాహనాల కోసం కొటేషన్లుడ ఫైళ్లలోనే సమాధి**

కొత్త వాహనాల కొనుగోలుకు ఎన్నిసార్లు కొటేషన్లు పిలిచినా, అవన్నీ మెకానిక్ సెక్షన్, ఈఈ కార్యాలయాల కబోర్డుల్లోనే దుమ్ము పట్టి ఉన్నాయన్న విమర్శలు ఉన్నాయి. అవసరం ఉన్నా, నిధులు ఉన్నా కొత్త వాహనాలను విడుదల చేయడంలో అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం లభించడం లేదు.

> కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న జీవీఎంసీ ప్రజల ఆరోగ్యాన్ని ఇలా నిర్లక్ష్యం చేస్తే నగర భవిష్యత్తు ఏమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జీవీఎంసీ
>
> **ఇప్పటికైనా స్పందించాలి... కమిషనర్ గారూ!**
>
> ఉన్నతాధికారులు, ముఖ్యంగా కమిషనర్ స్పందించి ప్రజారోగ్య శాఖకు తక్షణమే కొత్త వాహనాలు అందించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే.. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన సంస్థే ప్రజల ఆరోగ్యానికి ప్రమాదంగా మారిందన్న ముద్ర జీవీఎంసీపై పడడం ఖాయమనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

**ప్రమాదాలు జరిగినాడ గుట్టుచప్పుడు కాకుండా కొనసాగింపు!**

పాత వాహనాల వల్ల ఇప్పటికే పలు చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయన్న సమాచారం ఉన్నా, వాటిని బయటకు రానివ్వకుండా మళ్లీ అదే వాహనాలను వినియోగించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని చెప్పవచ్చు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన శాఖలోనే ఇంత అలసత్వం ఉంటే, ఇక నగర ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**జోన్లు పెరిగాయిడ వాహనాలు మాత్రం పెరగలేదు!**

వార్డుల పరిధి పెరిగి, పనిభారం అధికమైనా కనీసం కొత్త వాహనాలు ఇవ్వకుండా, కాలం చెల్లిన చిన్న వాహనాలతోనే సేవలు కొనసాగించాలనుకోవడం ప్రజారోగ్యంపై చేస్తున్న నేరంతో సమానమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఎపిసోడ్ -2 లో....**
**ప్రజారోగ్య శాఖలోనే అసలు 'జబ్బు'?**
**కొత్త వాహనాల కొటేషన్లుడ ఫైళ్లకే పరిమితం చేసింది ఎవరు..?**

## ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు




- లిక్కర్ స్కాంలో ముగిసిన విజయసాయి రెడ్డి ఈడీ విచారణ
- అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయి
- రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం
- జగన్ చుట్టూ ఉన్న కోటరీ వల్లే పార్టీకి నష్టమంటూ వ్యాఖ్య
- తనపై చేసిన వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరైన వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయడంతో పాటు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి వల్లే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని, ఆ కోటరీ మాటలు నమ్మితే జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని తేల్చిచెప్పారు.గత ఏడాది రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విజయసాయి రెడ్డి, ఆ నిర్ణయంపై యూ-టర్న్ తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని, జూన్ తర్వాత తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడిస్తానని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్

- మిగతా 2లో...

## దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ... రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

- పరస్పర సహకారంతో అభివృద్ధిపై ఇరు నేతల చర్చ
- ఏపీ విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతిని వివరించిన నారా లోకేశ్
- తెలంగాణ స్కిల్ క్యాంపస్‌లను చూడాలని లోకేష్‌కు రేవంత్ ఆహ్వానం
- మేడారం జాతరకు రావాలని లోకేష్‌ను ఆహ్వానించిన సీఎం



- మిగతా 2లో...

## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి

- జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం
- 200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం
- గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు



**పెన్ పవర్ డెస్క్:**జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.



## జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్..

### దావోస్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి

- ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ నిపుణులకు తీవ్ర కొరత ఉందని వెల్లడించిన మంత్రి లోకేశ్
- అమరావతిని క్వాంటమ్ హబ్‌గా మార్చి, కంప్యూటర్ల తయారీ, ఎగుమతే లక్ష్యమన్న లోకేశ్
- ఏపీలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (C4IR) ఏర్పాటుకు చర్యలు
- ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఏపీకి డబ్ల్యూఈఎఫ్ సహకారం

**పెన్ పవర్ డెస్క్:**క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదే శ్ కీలక ముందడుగు వేయనుందని, 2026 జులై

- మిగతా 2లో...

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్...

### శివరాత్రికి ముందే కోటప్పకొండ కొత్త రోడ్డు ప్రారంభం

- కోటప్పకొండ - కొత్తపాలెం రోడ్డును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- రూ.3.9 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో 8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం
- శివరాత్రికి ముందే రోడ్డు పూర్తి చేస్తామన్న హామీని నెరవేర్చిన పవన్
- లక్షన్నర మంది భక్తులతో పాటు స్థానిక రైతులకు, విద్యార్థులకు ప్రయోజనం
- గిరిప్రదక్షణ మార్గం నమూనా, జింకల పార్కును పరిశీలించిన డిప్యూటీ సీఎం



- మిగతా 2లో...

## దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకున్న సీఎం చంద్రబాబు
- పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ. 2.50 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాయని వెల్లడి
- గూగుల్, ఐబీఎం సీఈఓలు, లక్ష్మీ మిట్టల్ సహా 16 మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం
- ఉదయం హైదరాబాద్‌కు చేరుకుని, అమరావతిలో విధుల్లో పాల్గొననున్న సీఎం
- ప్రపంచ సంస్థలు భారత్ వైపు చూస్తున్నాయని, ఇది శుభపరిణామమని వ్యాఖ్య

- మిగతా 2లో...



## ఎడిటర్ వ్యూ

## జనతా పార్టీ ఆవిర్భావ నేపథ్యం

49 ఏళ్ళ క్రితం ఇదే రోజున అంటే 1977 జనవరి 23న 'జనసంఘ్', 'భారతీయ లోక్‌దళ్', కాంగ్రెస్ (ఓ), 'స్వతంత్ర పార్టీ', 'సోషలిస్టు పార్టీ'లు కలిసి నేటి భారతీయ జనతా పార్టీ పూర్వపు భాగస్వామియైన 'జనతాపార్టీ'గా ఏర్పడ్డాయి. ఈ నేపథ్యాన్ని పరిశీలిస్తే.. 1951 అక్టోబర్ 21న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీని ఏర్పాటు చేశాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఏర్పాటు చేసిన ఈ పార్టీకి ఎన్నికల చిహ్నంగా దీపం గుర్తు లభించింది. 1952లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఈ పార్టీకి 3 లోక్‌సభ స్థానాలు లభించాయి. అందులో ఒక స్థానం పార్టీ స్థాపకుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ విజయం సాధించింది. 1967 తరువాత ఈ పార్టీ బలపడింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఆధారపడిన పార్టీ కావడంతో ఈ పార్టీ హిందూ జాతీయవాద లక్షణాలను కలిగిఉంది. ఈ పార్టీలో ప్రముఖ స్థానాలను కలిగిన నాయకులు కూడా ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలే. 1964లో ఏర్పడిన విశ్వ హిందూ పరిషత్తు ఈ పార్టీకి సన్నిహితంగా ఉంది. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో ఆయన సోషలిస్టు భావనలకు విసుగు చెందిన పలు భారతీయ జాతీయ కాంగ్రెస్ నేతలు ఈ పార్టీ పట్ల ఆకర్షితులయ్యారు. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పార్టీ ఉనికి నిలుపుకుంది. 1975లో దేశంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించడంతో విపక్షాలకు చెందిన పలు నేతలను ఎలాంటి కారణం లేకుండానే జైళ్ళకు తరలించారు. అదే కాలంలో భారతీయ జనసంఘ్ ప్రముఖ నేతలు కూడా జైలుజీవితం గడిపారు. 1977లో అత్యవసర పరిస్థితిని తొలిగించి ఎన్నికలు జరుపడంతో దేశంలో మారిన రాజకీయ సమీకరణాల వలన భారతీయ జనసంఘ్‌తో పాటు భారతీయ లోక్‌దళ్, కాంగ్రెస్ (ఓ), సోషలిస్ట్ పార్టీలు కలిసి ఉమ్మడిగా జనతా పార్టీని ఏర్పాటు చేసుకున్నాయి. 1951లో శ్యాంప్రసాద్ ముఖర్జీ చే స్థాపించబడిన జనసంఘ్ 1977లో జనతా పార్టీలో విలీనం చేయబడింది. ఎన్నికలలో ఈ పార్టీ విజయం సాధించడంతో భారతదేశంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వంగా జనతా ప్రభుత్వం పేరు సంపాదించింది. మురార్జీ దేశాయ్ నేతృత్వం వహించిన జనతా ప్రభుత్వంలో పూర్వపు జనసంఘ్ నేతలైన అటల్ బిహారీ వాజపేయికి విదేశాంగ మంత్రిత్వ శాఖ లభించగా, లాల్ కృష్ణ అద్వానీకి సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ లభించింది. జనతా ప్రభుత్వం విచ్ఛిన్నం కావడంతో 1980 లోక్‌సభ ఎన్నికల ముందు జనసంఘ నేతలు జనతా పార్టీ నుండి బయటకు వచ్చి భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ భారతదేశంలో ప్రముఖ జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటి. రాజకీయ కురు పితామహుడు అటల్ బిహారీ వాజపేయి భారతీయ జనతా పార్టీకి తొలి అధ్యక్షుడిగా పనిచేశారు. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధికసంఖ్యాక వర్గం యొక్క మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. సాంప్రదాయ సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయ రక్షణ దీని భావ జాలాలు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధానపాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి మద్దతు ఇస్తున్నాయి. 1989 తరువాత ఈ పార్టీ బలపడింది. అటల్ బిహారీ వాజపేయి 3 సార్లు ప్రధానమంత్రి పదవిని కూడా చేపట్టినారు. భాజపా, అనేక ఇతర పార్టీల మద్దతుతో 1999 నుండి 2004 వరకు భారతదేశ ప్రభుత్వము భారత కేంద్ర ప్రభుత్వాన్ని పాలించింది. దాని సీనియర్ నాయకులైన అటల్ బిహారీ వాజపేయి ప్రధాని గాను, లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధాన మంత్రి గానూ పనిచేశారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో ప్రధాన పార్టీ అయిన భాజపా, భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షముగా 2014 మే వరకు కొనసాగింది. సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభ లోని 543 స్థానాలకు మునుపెన్నడూ లేనన్ని 281 స్థానాలు గెలుచుకున్న భాజపా (మిత్ర పక్షాలతో కలిసి జాతీయ ప్రజాస్వామ్య కూటమికి 337 స్థానాలు) నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేబట్టింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించింది. 2024 ఎన్నికల్లో 543 స్థానాలలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమి 293 స్థానాలతో మెజారిటీ సాధించింది. ఇందులో బీజేపీ పార్టీ స్వంతంగా గెలుచుకున్న 240 సీట్లు ఉన్నాయి, ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 సీట్లు వచ్చాయి, ఇందులో కాంగ్రెస్ పార్టీకి స్వంతంగా గెలుచుకున్న 99 స్థానాలు ఉన్నాయి. 2024 జూన్ 9న, భారతీయ జనతా పార్టీ మెజారిటీని కోల్పోయినప్పటికీ, జాతీయ ప్రజాస్వామ్య కూటమికి నాయకుడిగా ఎన్నికై, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారం చేపట్టింది. ప్రస్తుతం మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధానిగా ప్రభుత్వంగా కొనసాగుతున్నది.

# దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ... రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల మధ్య స్నేహపూర్వక భేటీ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల అభివృద్ధి, ప్రగతి ప్రణాళికలపై ఇరువురు నేతలు ఫలవంతమైన చర్చలు జరిపారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి నారా లోకేశ్... సీఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ప్రతిగా సీఎం రేవంత్ రెడ్డి కూడా లోకేశ్ ను సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న విద్యా సంస్కరణలు, ఐటీ రంగంలో సాధిస్తున్న ప్రగతిని లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' కోసం తీసుకుంటున్న చర్యలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాల గురించి చర్చించారు. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి, తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ముఖ్యంగా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణలోని ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ క్యాంపస్‌లను సందర్శించి, అక్కడ అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించాలని లోకేశ్ ను ఆయన ఆహ్వానించారు. అలాగే, కోట్లాది మంది భక్తులు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని వందల కోట్ల రూపాయలతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, తప్పకుండా వనదేవతలను దర్శించుకోవాలని లోకేష్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.
పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు పరస్పరం పోటీపడుతూనే, అభివృద్ధి విషయంలో సహకరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో ముందుకెళితే దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్...

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి భక్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. శివరాత్రి ఉత్సవాలలోపు రహదారి సౌకర్యం కల్పిస్తామన్న హామీని నెరవేరుస్తూ... కోటప్పకొండ - కొత్తపాలెం గ్రామాల మధ్య నిర్మించిన నూతన రహదారిని గురువారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. రూ.3.9 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మించారు.
కోటప్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఆ తర్వాత రోడ్డుపై కొంత దూరం నడిచి, నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు ఈ రోడ్డు ఆవశ్యకతను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్, శివరాత్రి నాటికి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నూతన రహదారితో మహాశివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. అంతేకాకుండా, కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడనుంది. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పవన్ కల్యాణ్‌ను కలిసి, తమ కోసం రహదారి నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పాఠశాలకు క్రీడా మైదానంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్.. కోటప్పకొండలో చేపట్టనున్న గిరిప్రదక్షిణ మార్గం నమూనా లేఅవుట్‌తో పాటు, జింకల పార్కును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇన్‌ఛార్జ్ సయ్యద్ జిలాని, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన నాలుగు రోజుల పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి బయల్దేరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొన్న ఆయన, శుక్రవారం ఉదయం 8:25 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా అమరావతికి పయనమై, ఉదయం 11:30 గంటల నుంచి సచివాలయంలో అధికారిక విధుల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత ఫలవంతంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కేవలం మూడు రోజుల సమావేశాల ద్వారానే గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వ్యవసాయం, టూరిజం వంటి కీలక రంగాల్లో సుమారు రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాయని ఆయన వివరించారు. ఈ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న ప్రగతిని, అందుబాటులో ఉన్న వనరులను ప్రపంచ వేదికపై సమర్థంగా వివరించగలిగామని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు ఇప్పుడు భారత్ వైపు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, దేశంలోని యువశక్తి, సమర్థ నాయకత్వం, సానుకూల పాలసీలే ఇందుకు కారణమని ఆయన విశ్లేషించారు. తన పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు మొత్తం 36కు పైగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్సెలర్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ వంటి 16 మందికి పైగా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతోనూ భేటీ అయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించిన 9కి పైగా సెషన్లలో పాల్గొని, ప్రపంచ పారిశ్రామిక రంగంలోని తాజా పోకడలను, పారిశ్రామికవేత్తల ఆలోచనలను తెలుసుకున్నారు. ఈ సదస్సు 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌'ను ప్రపంచానికి మరింత చేరువ చేసేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలను అంచనా వేసేందుకు ఎంతగానో దోహదపడిందని ఆయన పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా యూరప్‌లోని తెలుగు ప్రజలతోనూ చంద్రబాబు మమేకమయ్యారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. దావోస్ వేదికగా పలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

# జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్..

- మొదటి పేజి తరువాయి
నాటికి దక్షిణాసియాలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఆవిష్కరించనున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో ఆయన పాల్గొన్నారు. "నైపుణ్యాలు, సహకారంతో క్వాంటమ్ ఆవిష్కరణలను వేగవంతం చేయడం" అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో లోకేశ్ ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని తెలిపారు. 2024లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్, 2030 నాటికి 41.8 శాతం వార్షిక సగటు వృద్ధి రేటుతో 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అయితే, ఈ రంగానికి అవసరమైన నిపుణుల్లో ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒకవంతు మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఈ నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు.

**అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ**

ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో 133-క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ 2ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఇది భారతదేశంలోనే తొలి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌కు కేంద్రంగా ఉంటుందని తెలిపారు. 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ఇన్నోవేషన్ జిల్లాలో అంతర్జాతీయ స్థాయి పరిశోధన కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో కలిసి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు, 50 వేల మందికి పైగా శిక్షణ అందించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తామన్నారు. 2026 జనవరి నాటికి 100 క్వాంటమ్ అల్గోరిథంలను, ఆగస్టు 15 నాటికి 100 క్వాంటమ్ వినియోగ కేసులను పరీక్షించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి నుంచి క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేసి, ప్రపంచానికి ఎగుమతి చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.

**మూడంచెల నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక**

క్వాంటమ్ రంగంలో నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు ఏపీ ప్రభుత్వం మూడంచెల వ్యూహాన్ని అమలు చేయనుందని లోకేశ్ వివరించారు. తొలి దశలో 10 లక్షల మందికి క్వాంటమ్ అక్షరాస్యత కల్పించడం, రెండో దశలో పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేయడం, మూడో దశలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా లక్ష మంది డెవలపర్లను సిద్ధం చేస్తామని తెలిపారు. భారత ప్రభుత్వం కూడా 'నేషనల్ క్వాంటమ్ మిషన్' ద్వారా రూ.6,000 కోట్లతో ఈ రంగాన్ని ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు.

**ఏపీలో డబ్ల్యూఈఎఫ్ సెంటర్**

దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరౌజ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏడాదిలోగా ఏపీలో డబ్ల్యూఈఎఫ్-సీ4ఐఆర్ (సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్)ను కార్యాచరణలోకి తీసుకురావడంపై చర్చించారు. ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై ఈ కేంద్రం దృష్టి సారిస్తుంది. గత ఏడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం, డబ్ల్యూఈఎఫ్ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సాధ్యమైనంత త్వరగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఖైరౌజ్ హామీ ఇచ్చారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించి, చర్చలు వాస్తవ పెట్టుబడులుగా మారాలని ఆశిస్తున్నట్లు మంత్రి లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

- మొదటి పేజి తరువాయి
విచారణలో భాగంగా ఈడీ అధికారులు తనను ప్రశ్నించారని, అయితే అసలు ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని తాను భావించడం లేదని అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. మిథున్ రెడ్డి కోరిక మేరకు శ్రీధర్ రెడ్డి కంపెనీకి సిఫారసు చేసిన మాట వాస్తవమేనని, కానీ రూ.100 కోట్లు ఏర్పాటు చేయాలని జగన్ తనతో ఎన్నడూ చెప్పలేదని ఆయన కుండబద్దలు కొట్టారు.
ఈ సందర్భంగా జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి రెడ్డి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ చుట్టూ ఉన్న కోటరీ పెట్టే వేధింపులు, అవమానాలు తట్టుకోలేకపోయాను. ఆ కోటరీయే నన్ను పొగబెట్టి నెమ్మదిగా పార్టీ నుంచి బయటకు పంపించింది. కోటరీలోని కొందరు ఇప్పటికీ తింటూనే ఉన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాకు ఇప్పుడు గౌరవం లేకుండా పోయింది. ఈ కోటరీ మాటలు నమ్మడం కొనసాగిస్తే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు" అని ఘాటుగా విమర్శించారు. తాను 'నంబర్ 2' అనే మాట వాస్తవమేనని, కానీ, కేవలం తనపై కేసులు వచ్చినప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి మాత్రమే తనను నంబర్ 2గా ప్రచారం చేశారని వాపోయారు. కానీ లాభాలు పంచుకోవడంలో మాత్రం తన స్థానం వంద తర్వాతనే అని అన్నారు. ఇక 'ప్రలోభాలకు లొంగిపోయారు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, ఆ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకుంటేనే తదుపరి ఆలోచన ఉంటుందని షరతు విధించారు. టీడీపీ కూటమిని విడగొడితేనే జగన్‌కు మళ్లీ అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషణ చేశారు. తనకు విశాఖలో ఒక అపార్ట్‌మెంట్ తప్ప మరేమీ లేదని, ఏడాదిగా వ్యవసాయం చేసుకుంటున్నానని, సంబంధం లేని విషయాల్లో తనను ఇరికించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

## టీవీకే పార్టీకి విజిల్ గుర్తు... ప్రవీణ్ చక్రవర్తి వ్యాఖ్యలతో కాంగ్రెస్ లో కలకలం!

**విజయ్ పార్టీకి విజిల్ గుర్తు కేటాయింపుపై కాంగ్రెస్ నేత హర్షం**
**ప్రవీణ్ చక్రవర్తి సోషల్ మీడియా పోస్ట్**
**డీఎంకేతో పొత్తు కొనసాగుతుందని కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టం**
**గతంలోనూ విజయ్‌తో ప్రవీణ్ భేటీ కావడంపై కొనసాగుతున్న చర్చ**
**నేతల వ్యాఖ్యలతో డీఎంకే-కాంగ్రెస్ కూటమిలో గందరగోళ పరిస్థితులు**



కాంగ్రెస్ పార్టీకి సొంత నేతలతోనే తల పోట్లు కొత్తేమీ కాదు. జాతీయ స్థాయిలో శశిథరూర్ వంటి వారు కాంగ్రెస్ వ్యతిరేక గళం వినిపిస్తుండడం తెలిసిందే. రాష్ట్రాల స్థాయిలోనూ కొందరు కాంగ్రెస్ అసమ్మతివాదులు ఉన్నారు. అలాంటివారిలో తమిళనాడు నేత ప్రవీణ్ చక్రవర్తి ఒకరు. ఆయన కాంగ్రెస్ లో ఉన్నప్పటికీ, దాదాపు ప్రతి విషయంలోనూ 'పార్టీ లైన్'కు ఆవలే ఉంటారు. తాజాగా, విజయ్ టీవీకే పార్టీకి ఎన్నికల సంఘం విజిల్ గుర్తును కేటాయిస్తే.. ఈయన హర్షం వ్యక్తం చేశారు. అధికార డీఎంకేతో కాంగ్రెస్ పొత్తులో ఉండగా... డీఎంకే వ్యతిరేకి అయిన విజయ్ కు ప్రవీణ్ చక్రవర్తి మద్దతు పలకడడం తమిళనాడు కాంగ్రెస్ నాయకత్వానికి మింగుడుపడడంలేదు. అధికార డీఎంకే కూటమితోనే కలిసి ప్రయాణించాలని కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఆయన మాత్రం నటుడు విజయ్ స్థాపించిన కొత్త పార్టీకి అనుకూలంగా సంకేతాలు పంపుతూ కలకలం రేపుతున్నారు. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం 'విజిల్' గుర్తును కేటాయించింది. ఈ ప్రకటన వచ్చిన వెంటనే టీవీకే మద్దతుదారులతో కలిసి ప్రవీణ్ చక్రవర్తి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "2026 తమిళనాడు ఎన్నికలకు విజిల్ ఊదేశారు. అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉన్నాయి" అని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు డీఎంకే-కాంగ్రెస్ కూటమిలో చర్చనీయాంశంగా మారాయి. డీఎంకే ప్రభుత్వం, సీఎం స్టాలిన్‌పై విజయ్ విమర్శలు చేస్తున్నప్పటికీ, ప్రవీణ్ ఆయనకు మద్దతుగా నిలవడం ఇది తొలిసారి కాదు. ఇటీవల చెన్నైలోని టీవీకే కార్యాలయంలో విజయ్‌తో ప్రవీణ్ చక్రవర్తి ఏకాంతంగా సమావేశం కావడం రాజకీయంగా ఊహాగానాలకు తెరలేపింది. పొత్తుల విషయంలో గందరగోళం సృష్టించవద్దని రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ పెద్దలు స్పష్టంగా చెప్పినప్పటికీ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఈ వివాదంపై తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు కే. సెల్వపెరుంతగై స్పందిస్తూ, పార్టీ పూర్తిగా ఏఐసీసీ ఆదేశాలకు కట్టుబడి ఉందని, పొత్తుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాగా, ఈ విజిల్ గుర్తును గతంలో 2019లో కర్ణాటకలో ప్రకాశ్ రాజ్, 2021లో తమిళనాడులో నటుడు మయిల్ సామి స్వతంత్ర అభ్యర్థులుగా ఉపయోగించుకున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల పరిషత్ అధ్యక్షురాలు బోయిన కుమారి గురువారం తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యాలయానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి కూడా ఉన్నారు.


# పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## జీవీఎంసీ కి తాకిన ఎస్ జి ఎస్ డబ్ల్యు జేఏసీ'క్యాండిల్ ర్యాలీ సెగ'





- హృదయాలను కలచివేసిన 'ఉదయ్'మరణం-జీవీఎంసీని చుట్టుముట్టిన జేఏసీ
- అధికారులరా మా(మరణ) ఘోష వినండి - మా రెగ్యులర్ డ్యూటీస్ మాకు ఇవ్వండి
- చేసే పనిలో"ఒత్తిడి"వద్దు సో కాజ్ నోటీసులు అసలే వద్దు - మరణాలకు కారణమైన పని"ఒత్తిడికి"మీరు కారణం కావొద్దు
- గతంలో చంద్రమోహన్,
- మొన్న నూకరాజు నిన్న ఉదయ్,తరువాత !?
- మరణాలకు కారణం ఒక్కటే పని"ఒత్తిడి"

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 22:** మనసులో మాట పడే వేదన చెప్పుకునేందుకు సమయం లేదు,వినే వారు ఎవరు ! సహోద్యోగులలో ఎవరి బాధ వారిది,వారి పని ఒత్తిడి వారిదే! ఇంట్లోవారికి చెప్పలేము సహోద్యోగులకు చెప్పలేము అందరిదీ ఒకటే బాధ,అందరిదీ ఒకటే వ్యధ అదే,,పని ఒత్తిడి గాథ

గతంలో చంద్రమోహన్, మొన్న మురళి,నిన్న ఉదయ్, తరువాత ఎవరో ! వీరి మరణాలకు కారణం పని'ఒత్తిడి'

మనసులో మాట

నేను మీ ఉదయ్ కుమార్ (1086009-వార్డ్ ప్లానింగ్ సెక్రటరీను).గుర్తుకు వచ్చానా? అదేనండి తేదీ: 13-01-2026 న మంగళవారం నాడు ఆన్ డ్యూటీ లో హార్ట్ ఎటాక్ తో మరణించాను కదా! నా మరణ వార్త విని మీ అందరూ చాలా బాధపడ్డారు కదా! వరుసుగా మూడు రోజులు పండగ సెలవులు రావడంతో చాలామంది సొంత ఊర్లకు వెళ్లడంతో నా అంతిమయాత్ర కు రాలేకపోయారని అర్థం చేసుకున్నాను.

నాకోసం మీరందరూ మన జీవీఎంసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడానికి ఆలోచన చేస్తున్న విషయం నేను పై నుండి చూశాను. నాపై మీరు చూపుతున్నప్రేమాభిమానాలకు చాలా గర్వంగా ఉంది. మన జీవీఎంసీ లో గతంలో చంద్రమోహన్,గతసంవత్సరం రాజుబాబు,ఇటీవల నూకరాజు,ఇప్పుడు నేను... ఇలా హఠాత్తుగా మరణించాము.

గత నవంబరు నెలలో నూకరాజుమరణించినప్పుడు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో నేను కూడా పాల్గొన్నాను.ఆరోజు ఊహించలేదు తర్వాత మరణం నాదే అవుతుందని. రెగ్యులర్ డ్యూటీస్ తో పాటు, ఇన్చార్జ్ డ్యూటీస్,నిత్యం వివిధ రకాలైన సర్వేలు

బి ఎల్ ఒ డ్యూటీలతో తీవ్రమైన పని ఒత్తిడి ఎదుర్కొన్నాను.ఇప్పుడు ఇలా హఠాత్తుగా హార్ట్ ఎటాక్ తో మరణించాను.ఈరోజు నా కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉంది. మీరందరూ నా కుటుంబానికి అండగా ఉంటారనే ధైర్యం నాకు ఉంది.

నా మరణానికి సంతాపంగా "క్యాండిల్ ర్యాలీ" ద్వారా నాకు ఘనంగా నివాళులు అర్పించడానికి రాబోతున్న మీ అందరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు. అంటూ తన మరణ ఘోషను మరణానికి గల కారణాలను వెల్లబుచ్చుతూ వెలువడిన జేఏసీ కరపత్రం చదివిన వారికి మనసును కలచివేసింది.

జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద లక్ష్మివారం నిర్వహించిన సహుద్యోగి 'ఉదయ్'మరణాని కి సంతాపం తెలియజేస్తూ ఎస్ జి ఎస్ డబ్ల్యు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.



## పాఠశాలను సందర్శించిన మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్.....



**నాతవరం, పెన్ పవర్ (జనవరి 22):** మండలంలో గల గాంధీనగరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం మండల అభివృద్ధి అధికారి ఎం సత్య శ్రీనివాస్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తరగతి గదులు, మరుగుదొడ్లు,మధ్యాహ్న భోజనశాలను పరిశీలించి మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు.విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని, నాణ్యమైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.పాఠశాల వాతావరణం శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నానాజీ, పంచాయతీ కార్యదర్శి వెంకట అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో వైసీపీ సమరశంఖం

### కార్యకర్తల్లో జోష్ నింపిన మజ్జి శ్రీనివాసరావు, సిరమ్మ



**పద్మనాభం, పెన్ పవర్, జనవరి 22. :** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ , ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది. పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల స్థాయి పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.క్షేత్రస్థాయిలో పోరాడదాం: మజ్జి శ్రీనివా సరావు పిలుపు,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఉత్తరాంధ్ర రీజనల్కో-ఆర్డినేటర్ కూరసాల కన్నబాబు, విశాఖ జిల్లా పార్టీ ఆధ్యక్షులు కేకే రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, ఉత్తరాంధ్ర జోన్-1కో-ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి గార్లు మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గళ మెత్తాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజలకు అండగా నిలవడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.మరియు కార్యకర్తలకు ధైర్యం నూరి పోశారు. వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీఎల్లప్పుడూ ప్రజా పక్షమే నని, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు.యువతకు స్ఫూర్తిగా సిరమ్మ

ఈ సమావేశంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన ఆమె, కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. వారసత్వం అంటే కేవలం పదవి కాదు, ప్రజల పట్ల ఉండే బాధ్యత అని



ఆమె తన నడవడికతో చాటిచెప్పారు.

ముఖ్యంగా యువతను రాజకీయాల్లో క్రియాశీలకం చేయడంలో సిరమ్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. "నాయకుడు అంటే కార్యకర్తలతో కలిసి నడిచేవాడు" అనే సిద్ధాంతంతో ఆమె క్యాడర్‌ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలకు, నాయ కత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ ఆమె చూపిస్తున్న చొరవ భీమిలి నియోజకవర్గ యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది.నాయకుల ఐక్యమత్యం.

ఈ కార్యక్రమంలో విశాఖ వైస్ జెడ్పీ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కె రాంబాబు, బుగత సత్యనారాయణ, తలాడ పద్మనాభం (పద్దు)తో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. సిరమ్మ రాకతో పద్మనాభం మండల పార్టీలో కొత్త జోష్ నెలకొందని, పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న కృషి భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# పండగ వేళ డీలర్లకు జీతాల్లేవు...!



**అల్లూరి జిల్లా రేషన్ డీలర్ల ఆగ్రహం.**

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 22 :**ప్రభుత్వానికి నిబద్ధంగా పనిచేస్తూ ప్రతి నెలా ప్రజలకు అన్నం అందిస్తున్న రేషన్ డీలర్లకు మాత్రం పండగ వేళ పస్తులు తప్పని పరిస్థితి నెలకొంది. అల్లూరి జిల్లా వ్యాప్తంగా నాలుగు నెలలుగా కమిషన్ జీతాలు చెల్లించకపోవడం వల్ల రేషన్ డీలర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు.సంక్రాంతి వంటి ముఖ్యమైన పండుగ కూడా డీలర్ల కుటుంబాల్లో ఆనందం లేకుండా గడిచింది అంటూ రేషన్ డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు కడుపు నింపుతున్న డీలర్ల కుటుంబాలు మాత్రం పండగ రోజుల్లోనే అప్పుల భారంతో, జీతాల కోసం ఎదురుచూస్తూ నిరుత్సాహంగా పండగ జరుపుకున్న పరిస్థితి కనిపిస్తోంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కరోజు కూడా విరామం లేకుండా రేషన్ సరఫరా కొనసాగిస్తున్నామని, అయినా నాలుగు నెలలుగా కమిషన్ జమ కాకపోవడం సివిల్ సప్లై అధికారుల ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమని డీలర్లు ఆరోపిస్తున్నారు. సంక్రాంతి ముగిసి మూడు రోజులు గడిచినా ఇప్పటికీ సమస్యకు పరిష్కారం లేకపోవడం డీలర్లలో ఆగ్రహాన్ని రెచ్చగొడుతోంది.ఇదిలా ఉండగా, గత 12 ఏళ్లుగా మిడ్‌డే మిల్స్, ఐసిడిఎస్ కమిషన్లు కూడా చెల్లించకపోవడం పై డీలర్లు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి దుకాణాలు నడుపుతూ, బ్యాంకులు, వడ్డీ వ్యాపారుల ఒత్తిడితో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నామని వాపోతున్నారు.

గత నెలలో జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అధికారులకు వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. డీలర్లకు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడతామని అల్లూరి జిల్లా రేషన్ డీలర్లు హెచ్చరిస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న కమిషన్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా రేషన్ డీలర్ల కమిషన్ సొమ్ము విడుదల చేసి వచ్చేనెల రేషన్ సజావుగా సరఫరా అయ్యేటట్లు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి మరి.

## తాడేపల్లిలో వైఎస్ జగన్‌ను కలిసిన అరకు ఎంపీ, చింతపల్లి ఎంపీపీ



తనూజ రాణి, అనూషాదేవి

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 22 :** అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజ రాణి, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషాదేవి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకలంగా కలిశారు. ఈ భేటీ గిరిజన ప్రాంత రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

సమావేశం సందర్భంగా, అరకు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తాజా రాజకీయ పరిస్థితులు అలాగే చింతపల్లి మండల పరిధిలోని ప్రజా సమస్యలను వారు జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన ప్రాంతాల్లో పార్టీ పటిష్టతకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా జగన్ వారికి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలు, గిరిజన సంక్షేమ పథకాల అమలు తీరుపై జగన్ ఆరా తీశారు. ప్రజలకు అండగా ఉంటూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఆయన స్పష్టం చేసినట్లు వారు తెలిపారు. అధినేతను కలిసిన వారిలో ఎంపీ, ఎంపీపీలతో పాటు పలువురు ముఖ్య నాయకులు కూడా ఉన్నారు. ఈ భేటీ అనంతరం గిరిజన ప్రాంత నాయకుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# గ్రామీణ మౌళిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## రూ.1.5 కోట్లతో రావివలసరామవరం బీటీ రోడ్డు పనులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంఖుస్థాపన





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం, జనవరి 22 :** గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.

విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలం రావివలస గ్రామంలో రూ.1.5 కోట్ల వ్యయంతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు గురువారం మంత్రి కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. రావివలస నుంచి రామవరం వరకు చెంచువానిచెరువు, తుమ్మనాయుడు చెరువు మీదుగా ఈ రహదారిని నిర్మించనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి పనులు చేపడుతున్నామని చెప్పారు.

గ్రామీణ రోడ్లు, సీసీ డ్రైన్లు, గోశాలలు, స్మశానాల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యతనిస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ద్వారా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల జీవన విధానంలో సానుకూల మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్యవంతమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాలరాజు, మాజీ మండలాధ్యక్షులు కొండపల్లి కొండలరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూసపాటిరేగలో నేడు మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కర్రోతు బంగార్రాజు**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విజయనగరం/పూసపాటిరేగ, జనవరి 22:** రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పూసపాటిరేగలోని ఎన్.ఎస్.ఆర్. జూనియర్ & డిగ్రీ కళాశాలలో శుక్రవారం (జనవరి 23) మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎ.పి. మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు తెలిపారు.

ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, హెటీరో, డెక్కన్, అపోలో టైర్స్, యోకోహామా, డైకిన్, వోల్టాస్, కొల్గేట్, మెడ్‌ప్లస్, వరుణ్ మోటార్స్, నవతా రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ మనీ, పేటీఎం తదితర ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయని తెలిపారు.

10వ తరగతి నుంచి డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులకు వివిధ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం కలిగిన అభ్యర్థులు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు.

నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన సర్టిఫికెట్లతో హాజరై ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆయన కోరారు. వివరాల కోసం 9550262700, 8688572605, 7660828187 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# డ్రగ్స్ మీద యుద్ధం - యువత పరుగు కి సిద్ధం



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 22 :** భారత దేశ ఘనతంత్రదినోత్సవం జనవరి 26వ తేదీన యువత మత్తు పదార్థాల వినియోగంకి వ్యతిరేకంగా గాజువాక కూడలి నుండి జింక్ గేట్ వరుకు 2కే రన్ పోస్టర్ ను గాజువాక శాసనసభ్యుడు ,ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మరియు స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ఆవిష్కరించారు .

నేటితరం యువత మత్తుకి బానిస కాకుండా అవగాహన ర్యాలీకి జాగరపు శ్రీను పిలుపినిచ్చారు.

గణతంత్ర దినోత్సవం రోజున మహాత్మ మదర్ థెరీసా టస్ట్ అధ్యక్షుడు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరంతో పాటు, పేదలకి ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పేద ప్రజలకి ఉచిత కంటి, దంత, చెవి, ఉచిత క్యాన్సర్ పరీక్షలు, గుండెకి సంబందించిన ఈ సి జి ఉచితంగా సేవలు అందిస్తున్నట్టు జాగరపు శ్రీను తెలిపారు. గాజువాక టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీను , 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ , జనసేన సీనియర్ నాయకులు కరణం కనకరావు ,వందే భారత్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వినోద్ బాలు, విశాఖ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు తోకాడ రాము, కర్ణం బాబురావు, బొడ్డేపల్లి సంతోష్ కుమార్,చక్రి, నవీన్, తదితరులు పాల్గొన్నారు .

# వైఎస్ఆర్‌సీపీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం విజయవంతం

**విశాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ**





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 22 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ విస్తృతస్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, రాబోయే రాజకీయ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీని కేడర్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భం గా గుర్తు చేశారు.

ఈ సమావేశంలో శాసనమండలి సభ్యురాలు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షు రాలు వరుదు కళ్యాణి , ఎమ్మెల్సీ కుంభ రవిబాబు , విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు చిన్న శ్రీను, ఉత్తరాంధ్ర జోన్1 కోఆర్డినేట ర్ హర్షవర్ధన్ రెడ్డి , మాజీ మంత్రి బాలరాజు పాల్గొన్నారు. అలాగే సమన్వయకర్తలు వాసు పల్లి గణేష్ కుమార్ , మళ్ళ విజయప్రసాద్ , తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ , మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, చింతల పూడి వెంకటరామయ్య, మాజీ మేయర్, డి ప్యూటీ మేయర్, రాష్ట్ర, జిల్లా స్థాయి వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జీవీఎంసీ కార్పొ రేటర్లు, రాష్ట్ర పార్టీ కార్యవర్గం సభ్యులు, నగరజిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో విశాఖ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ మహిళా విభాగాన్ని మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లడంపై చర్చ జరిగింది.

సమావేశం పార్టీ ఐక్యత, క్రమశిక్షణ, ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తూ విజయవంతంగా ముగిసింది.

# రథసప్తమి ఉత్సవాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన

## కె.ఆర్. స్టేడియంలో క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం, జనవరి 22:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి ఉత్సవాల నిర్వహణలో భాగంగా, శ్రీకాకుళం నగరంలోని కె.ఆర్. స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక వేదికల నిర్మాణం, ఎగ్జిబిషన్ స్టాళ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ సదుపాయాలు, ఎంట్రీ/ఎగ్జిట్ మార్గాలు, అత్యవసర సేవల కోసం ప్రత్యేక మార్గాల కేటాయింపు, గ్యాలరీలు, బారికేడ్ల పటిష్టత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు వేలాదిగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, గ్యాలరీలు, సిట్టింగ్ ఏర్పాట్లు, బారికేడ్లు పూర్తిగా సురక్షితంగా, పటిష్టంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జనవరి 24న జరగనున్న థమన్ మ్యూజికల్ షో వేదికను ప్రత్యేకంగా పరిశీలించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా తోపులాటలు లేదా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేస్తున్న కిడ్స్ ప్లే ఏరియా, అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఇతర వేదికలను పరిశీలించిన జిల్లా ఎస్పీ, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అలాగే ఎగ్జిబిషన్ స్టాళ్లను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను క్రమబద్ధీకరించాలని, వాహనాల రాకపోకలను సమర్థవంతంగా నియంత్రించాలని ఆదేశించారు.

భక్తులు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, డీఎస్పీ వివేకానంద, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఇమ్మనుయిల్ రాజు, అలాగే రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పాదర్శకంగా పట్టాదారు పాసు పుస్తకాల పరిశీలన

**జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్.**



**భోగాపురం, స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్.జనవరి 23:** పట్టాదారు పాసు పుస్తకాల వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ ఆదేశించారు. ఆయన గురువారం భోగాపురం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డుల పరిశీలన తీరును ఆయన స్వయంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి రికార్డుల ధృవీకరణ అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఇందులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తప్పులు లేని పాస్ పుస్తకాలను రూపొందించాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో తహసీల్దార్ ఎం.రమణమ్మ, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ అధికారులకు అవార్డ్ లు అందజేసిన విశాఖ సి పి శంఖ బ్రత బాగ్చి ఐపిఎస్



**గాజువాక :పెన్ పవర్ . జనవరి 22** డిసెంబర్ నెల నేర సమీక్ష టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ సమావేశ మందిరం లో సి పి శంఖ బ్రత బాగ్చి ఐపిఎస్ గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ కు 2025 సంవత్సరానికి ఉత్తమ దర్యాప్తు అధికారి అవార్డ్ , బెస్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ అవార్డ్ , గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ద్వితీయ ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డ్ లను సిటీ పోలీస్ అధికారుల సమక్షం లో బహుకరించారు.

2025 సంవత్సరం లో మూసి వేసిన కంచరపాలెం, ఏం ఆర్ పేట లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన రెండు మర్డర్ కేసులను విజయవంతంగా ఛేదించడం లో ప్రతిభ చూపినందుకు గాను ఉత్తమ పరిశోధన అధికారి గోల్డ్ మెడల్ మరియు ట్రోఫీ బహుకరించారు.

గాజువాక లో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ బాగా చేస్తూ, వినూత్న పద్ధతుల్లో ట్రాఫిక్ సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు ట్రాఫిక్ మేనేజ్మెంట్ లో గోల్డ్ మెడల్ మరియు ట్రోఫీ బహుకరించారు. విశాఖపట్నం సిటీ లో గాజువాక పోలీస్ స్టేషన్ ద్వితీయ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపిక కావడం తో సిల్వర్ మెడల్ & ట్రోఫీ బహుకరించారు.

అందరికంటే ఎక్కువగా మూడు మెడల్స్ సాధించారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా



**-చింతకాయల విజయ్**

**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 22) :** నిరుపేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం నర్సీపట్నంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయనిధి ఆపద్బాంధవిలా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన బాధితులకు సత్వరమే సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ. 4.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో శారదానగర్‌కు చెందిన చిన్నారి వాగ్దేవి వైద్యం కోసం మంజూరైన రూ. 3,45,679/- చెక్కును అందజేశారు.

మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన శెట్టి దేముడుకు రూ. 36,327/- చెక్కును అందించారు.

మాకవరపాలెంకు చెందిన రుత్తల రామాయమ్మకు రూ. 31,843/- విలువైన చెక్కును అందజేశారు. నాతవరం మండలం డి.యర్రవరం గ్రామానికి చెందిన రొంగలి నూకాలతల్లికి రూ. 36,084/- చెక్కును పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, మాకవరపాలెం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు, దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ జంపన నాగేంద్రరాజు స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు నేరుగా సేవచేసే ఉద్యోగం సాధించినందుకు గర్వపడాలి





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్.**
డిపిటిసిలోని ట్రైనీ కానిస్టేబుళ్ళను ఉద్దేశించి ప్రసంగించిన విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.

విజయనగరం పట్టణం సారిపల్లిలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జనవరి 22న ఆకస్మికంగా సందర్శించి, జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్ళుతో మమేకమై, శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించడంతోపాటు, శిక్షణ కేంద్రంలోని మౌళిక వసతులు, వసతి, మెస్ గురించి శిక్షణార్ధులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - ప్రజలకు నేరుగా సేవచేసే పోలీసు ఉద్యోగం సాధించినందుకు ప్రతీ శిక్షణ కానిస్టేబులు గర్వంగా భావించాలన్నారు. కరోనా ప్రభావం తీవ్రంగా ఉండే సమయంలో ప్రజలకు సేవలందించేందుకు పోలీసుశాఖ, వైద్యశాఖ ఫ్రంట్ లైను వారియర్లుగా నిలిచాయన్నారు. మన ప్రక్కనున్న వారు చనిపోతున్నారని తెలిసినా, ఎటువంటి భయానికి గురికాకుండా పోలీసు ఉద్యోగులు ప్రజలకు సేవలందించారన్నారు. పోలీసు ఉద్యోగులు క్రమశిక్షణతో కూడిన శారీరక శిక్షణ పొందడం వలనే ఇతరుల కంటే మెరుగైన ఇమ్యూనిటీ పొంది, కోవిడ్ వైరస్కు ఎదురు నిలిచారన్నారు. కావున, శిక్షణలో ప్రతీ ఒక్కరూ ఫిజికల్ ఫిట్నెస్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. శిక్షణలో కొన్ని ఒడిదుడుకులు ఉన్నప్పటికీ శిక్షణ పూర్తయిన తరువాత ప్రతీ ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అందరితో కలిసి భిన్న వాతావరణం, విభిన్నమైన ప్రాంతాల్లో శిక్షణ పొందడం వలన ఎవరితో ఏవిధంగా మెలగాలో తెలియడంతోపాటు, ప్రతీ ఒక్కరు శారీరక, మానసికంగా మెరుగవుతారన్నారు. సమాజంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులనే ఆశ్రయిస్తున్నారంటే ప్రజలు పోలీసు యూనిఫాంకు ఇస్తున్న విలువను అర్ధం చేసుకోవాలన్నారు. శిక్షణ నుండే ప్రతీ ఒక్కరూ ఆర్ధిక క్రమశిక్షణను పాటిస్తూ, భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలోను, తీవ్రవాదాన్ని, మావోయిజాన్ని అరికట్టుటలోను, పూర్తిగా నిర్మూలించడంలోను ఎపిఎస్పీ ప్రధాన భూమికను నిర్వహిస్తున్నదన్నారు. జీవితంలో చెడు వ్యసనాలకు, డ్రగ్స్ కు ఆకర్షితులు కావద్దని, సాంకేతికతను అందిపుచ్చుకొని, మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. పోలీసు విధులను స్మార్ట్ గా నిర్వహించాలని, శిక్షణను ఇష్టంతో పూర్తి చేయాలని శిక్షణార్థులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.

అనంతరం, శిక్షణార్థుల వసతి గదులను, తరగతి గదులను పరిశీలించారు. శిక్షణలో ఇన్ డోర్, ఔట్ డోర్ తరగతుల నిర్వహణ గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని వారికి కొన్ని సూచనలు చేసారు. శిక్షణార్థులను ఉత్సాహపరిచే విధంగా శిక్షణ నిర్వహణకు రూపకల్పన చేయాలన్నారు. శిక్షణార్థులతో కలసి జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు భోజనం చేసారు. శిక్షణార్థులకు అందించే మెస్ మెనూలో కొన్ని మార్పులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిటిసి డిఎస్పీ పి.నారాయణరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిపిటిసి సిఐలు ఎస్.కాంతారావు, ఆర్.ఎస్.ఎన్.రెడ్డి, ఎస్.గోవిందరావు, చంద్రశేఖర్, ఆర్ఐ టి. శ్రీనివాసరావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, శిక్షణ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.



## ఆలయాలు మరియు రాత్రి దొంగతనాల కేసుల్లో 11 కేసుల ఛేదన 6గురు నిందితుల అరెస్ట్



**కేసు వివరాలు తెలిపిన ఇన్స్పెక్టర్ పైడిపు నాయుడు.**

**శ్రీకాకుళం,స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్.. జనవరి 22:**
గార, శ్రీకాకుళం రూరల్, జె ఆర్ పురం పోలీసు స్టేషన్లు (శ్రీకాకుళం జిల్లా) మరియు ఎస్.కోట, డెంకాడ పోలీసు స్టేషన్లు (విజయనగరం జిల్లా) పరిధిలో నమోదైన ఆలయాలు మరియు రాత్రి దొంగతనాలకు సంబంధించిన మొత్తం 11 కేసులను పోలీసులు ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకొని కేసు ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నట్లు శ్రీకాకుళం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడిపు నాయుడు గురువారం ప్రకటన ద్వారా తెలిపారు.

వివరాల ప్రకారం
గార పోలీసు స్టేషన్లో 03 కేసులు, శ్రీకాకుళం రూరల్లో 02 కేసులు, రణస్థలంలో 01 కేసు, డెంకాడలో 03 కేసులు, ఎస్.కోటలో 02 కేసులు నమోదయ్యాయి.

నష్టపోయిన ఆస్తి (ఞశ్రీ్రాతీశీజూవతీఎ ాశీర్):
నగదు : రూ. 1,17,450/-
మద్యం సీసాలు : సుమారు రూ. 40,000/- విలువ.
రికవరీ చేసిన ప్రాపర్టీ (్రాతీశీజూవతీఎ =వఴశీజవతీవల 04 కేసులు):
శాలిహుండం కొండపై జరిగిన రెండు కేసుల్లో నగదు రూ. 6,050/-.
వొప్పంగి గ్రామంలోని ఆలయ దొంగతన కేసు శ్రీకాకుళం రూరల్ పీఎస్)లో నగదు రూ. 2,000/-.
శ్రీకాకుళం రూరల్ పరిధిలో నమోదైన మద్యం కేసులో నగదు రూ. 34,000/-.

ఫిర్యాదిదారు వివరాలు: మహేంద్రడ కూర్మ ఆచార్యులు (తండ్రి: సీతారామ మూర్తి), వయస్సు 34 సంవత్సరాలు, శాలిహుండం గ్రామం, గార మండలం, శ్రీకాకుళం జిల్లా.

కేసు సంక్షిప్త వివరణ:
తేదీ 11-01-2026 రాత్రి 8.00 గంటల నుండి 12-01-2026 ఉదయం 6.00 గంటల మధ్య గుర్తుతెలియని వ్యక్తులు శాలిహుండం కొండపై ఉన్న శ్రీ వసంతేశ్వర స్వామి మరియు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాల తాళాలు పగులగొట్టి, మూడు హుండీలను బయటకు తీసుకువెళ్లి అందులో ఉన్న నగదు రూ.5,000/-ను దొంగిలించి పరారయ్యారు.

అరెస్ట్ చేసిన నిందితులు:
-1 పట్నాల రంజీత్ (20 సం.), డెంకాడ, విజయనగరం జిల్లా.
-2 కోలుసు దుర్గ ప్రసాద్ (19 సం.), చేట్టువనిపేట, శ్రీకాకుళం.
-3 పట్నాల డిల్లిశ్వరరావు (21 సం.), దాసన్నపేట, విజయనగరం.
-4 చెల్లిబోయిన కామేశ్వరరావు (22 సం.), రామచంద్రపురం, గార మండలం.
జువెనైళ్లు:ముంత దుర్గ ప్రసాద్ (17 సం.).
కోలుసు శివ కుమార్ (15 సం.).

నిందితుల పట్టివేత:తేదీ 21-01-2026 న గార పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. గారికి అందిన సమాచారం మేరకు, తహశీల్దార్ అనుమతితో పోలీసులు సిబ్బందితో కలిసి గార మండల పరిధిలో తనిఖీలు నిర్వహించగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నారు. విచారణలో వారు గతంలో గుడి దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. అనంతరం సంబంధిత కేసుల్లో వారిని అరెస్ట్ చేశారు.
నిందితులపై గార, శ్రీకాకుళం రూరల్, జె.ఆర్.పురం, డెంకాడ, ఎస్.కోట పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 కేసులు నమోదై ఉన్నాయి.
ఈ కేసును ప్రతిభ కనబరిచిన విజయవంతంగా ఛేదించిన డీఎస్పీ వివేకానంద ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్, ఎస్సైలు,పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# భూ సర్వే పేరుతో భూ కబ్జాల కుట్రలు



### లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్ ప్రెస్‌మీట్ కూటమి నేతల తీవ్ర ఆరోపణలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 22 :**భూ సర్వే పేరుతో భూ కబ్జాలకు పాల్పడిన అక్ర మాలను కప్పిపుచ్చుకోవడం కోసమే వైఎస్ జగ న్ మోహన్ రెడ్డి తాజాగా నిర్వహించిన ప్రెస్‌మీ ట్ అని కూటమి నేతలు తీవ్ర ఆరోపణలు చేశా రు. లిక్కర్ స్కామ్‌పై ఈడీ విచారణ కొనసా గుతున్న వేళ ప్రజల దృష్టిని మళ్లించేందుకే బెం గళూరు నుంచి వచ్చి గంటన్నర పాటు అబద్ధా లతో ప్రెస్‌మీట్ చేశారని విమర్శించారు. గంటన్న రకు పైగా సాగిన జగన్ ప్రసంగంలో చెప్పిన అంశాలన్నీ అసత్యాలేనని, తన పాలనలో జరి గిన అక్రమాలు, అవలక్షణాలను చంద్రబాబు నా యుడిపై మోపే ప్రయత్నమేనని కూటమి నేతలు మండిపడ్డారు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమవుతుందన్న భావన జగన్ నైజమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

భూ సర్వే అక్రమాలపై 22 ప్రశ్నలు

ప్రభుత్వానికి నేడు వస్తున్న ప్రజా ఫిర్యాదుల్లో 70 శాతం పైగా భూ సర్వే అక్రమాలపైనే ఉన్నా యని కూటమి నేతలు తెలిపారు. జగన్ భూ సర్వేలో కుట్రలు లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజ లు భూ సమస్యలతో ఎందుకు అల్లాడుతున్నా రని ప్రశ్నించారు.జగన్ పాలనలో ఒంటిమిట్ట మండలం మాదవరంలో చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు భూ రికార్డులు తారుమా రు చేయడంతో అతడు, అతని భార్య, కుమార్తె ఆత్మహత్య చేసుకున్న ఘటనను గుర్తు చేశారు. ఆత్మహత్య నోట్‌లో భూ సర్వే అక్రమాలే కారణ మని స్పష్టంగా ఉందని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వేలో ఐదు లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు కబ్జాకు గురైనట్లు బయటపడిందని పేర్కొన్నారు. సర్వే రాళ్లు, పాస్‌పుస్తకాలపై జగన్ పేరు, ఫొటో ముద్రించేందుకు రూ.700 కోట్లకు పైగా ప్రజాధ నం దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

భూ కబ్జాలను దాచిపెట్టేందుకు మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో కీలక ఫైళ్లను తగల బెట్టించిన ఘటన వాస్తవం కాదా అని ప్రశ్నించా రు. అక్రమంగా 22-ఏ చట్టాన్ని ఉపయోగించి రైతుల భూములను చౌకగా వ్రాయించుకున్న ముఠా జగన్ చుట్టూనే ఉందని విమర్శించారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై తీవ్ర విమర్శలు భూ కబ్జాలకు బాటలు వేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చారని, ఆ చట్టాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయకపోతే ప్రజల ఆస్తులకు భద్రతే ఉండేది కాదని స్పష్టం చేశారు.2018 నవంబర్‌లో జగ్గయ్యపేటలో చంద్రబాబు ప్రభుత్వం భూ సర్వే పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేస్తూ, ఆ పారదర్శక విధానాన్ని జగన్ అక్రమాల సర్వేగా మార్చారని ఆరోపించారు. చంద్రబాబు ప్రారంభించిన భూ సర్వే క్రెడిట్‌ను చోరీ చేసి, తన అవలక్షణాన్ని చంద్రబాబుపై నెట్టడం దిగజారుడు రాజకీయమని మండిపడ్డారు.

హింస, దౌర్జన్యాలపై ఆరోపణలు

జగన్ పాలనలో పిన్నెల్లి, మాచవరం, ఆత్మకూ రు తదితర గ్రామాల్లో దళితులు, బీసీలు, ముస్లింలను గ్రామాల నుంచి తరిమికొట్టిన ఘటనలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆత్మకూరు గ్రామ ప్రజలు గుంటూరులో ఏళ్ల తరబడి నిరాశ్రయులుగా జీవించాల్సి వచ్చిందని తెలిపారు.

మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి సోదరుల చేతిలో హత్యలు జరిగాయని, రాజకీయ ప్రత్యర్థులపై హత్యాయత్నాలు చేసి వారికి పదవులు కట్టబెట్టిన చరిత్ర జగన్ పాలనదేనని ఆరోపించారు. తునిలో టీడీపీ బీసీ నేత బంగారయ్య హత్య వెనుక వైసీపీ నేతల పాత్ర ఉందని కూడా పేర్కొన్నారు.

లిక్కర్ స్కామ్, పెట్టుబడులపై డైవర్షన్ రాజకీయాలు రూ.3,500 కోట్ల లిక్కర్ స్కామ్‌లో విజయసాయిరెడ్డి, మిధున్ రెడ్డిపై ఈడీ విచారణ జరుగుతున్న వేళ ప్రజల దృష్టిని మళ్లించేందుకే జగన్ ప్రెస్‌మీట్ చేశారని కూటమి నేతలు స్పష్టం చేశారు. అలాగే దావోస్ లో చంద్రబాబు, లోకేష్ రాష్ట్రానికి తెస్తున్న భారీ పెట్టు బడులపై డైవర్షన్ కోసమే ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం గ్రామసభల ద్వారా అభ్యంతరాలు స్వీకరించి పారదర్శకంగా కొత్త పాస్‌పుస్తకాలు అందిస్తుం టే, జగన్ ఎందుకు ఆ విధానాన్ని అనుసరించలే దని ప్రశ్నించారు. రైతు ఆస్తిపై రాజకీయ ప్రచా రం కోసం తన ఫొటో ముద్రిం చడం దురుద్దేశమేనని విమర్శించారు.

భూ సర్వే, పాలన, అభివృద్ధి అన్నింటిలోనూ చంద్రబాబు నాయుడి రికార్డులు జగమెరిగిన సత్యమని, వాటిని అబద్ధాలతో మసకబార్చే ప్రయత్నాలు ఇక సాగవని కూటమి నేతలు హెచ్చరించారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అధికారంలో ఉన్న ప్రతిపక్షం మైన ప్రజల పక్షాన పని చేయడమే టిడిపి ధ్యేయం

రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా, జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి.



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 22**
తెలుగుదేశం పార్టీ కార్యాలయం పాత గాజువాక లో శాసనసభ్యుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా . శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రధాన తెలుగుదేశం పార్టీ కార్యాలయం వారు ప్రకటించిన ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను షిల్డ్ లను ఉత్తమ కార్యకర్తలకు రెండు వ రోజున సుమారు 119 మంది కార్యకర్తలకు అందజేశారు . తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ ఉత్తమ కార్యకర్త అవార్డులు ఏ ఒక్కరి సిఫారసులతో వచ్చింది కాదని వారి వారి సొంత ప్రతిభలతో దక్కించుకున్న అవార్డు అని పల్లా అన్నారు. విశిష్టత అతిధి గా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మిరెడ్డి పట్టాభి మాట్లాడుతూ మీరిచ్చిన సహకారంతో నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పుతో విజయంతో ఎంత గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రాష్ట్ర పౌరశాల పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ , 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్ బోండా జగన్ , రాష్ట్ర డైరెక్టర్ మొల్లి పేంటిరాజు, తెలుగు యువత అధ్యక్షుడు యం గణపతి , తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరేష్ , 73 వ వార్డు అధ్యక్షుడు సింగూరు అనంత , వార్డ్ ప్రధాన కార్యదర్శి నవంబర్ దేవుడు , ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటపల్లి ప్రసాద్ , వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డి వెంకట అప్పారావు , జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి , స్వరూప రాణి , ముత్యాలమ్మ వరలక్ష్మి రాణి ప్రమీల, సందీపు, చిన్న దేవుడు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేగుబ్బర వ్యాధి గ్రస్తులకు శస్త్రచికిత్స.



**అరకులోయ పెన్ పవర్ 22**:అరకులోయ మండల కేంద్రం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరెండెంట్ డాక్టర్ రాము ఆధ్వర్యంలో ఇద్దరు పేగుబ్బరం వ్యాధి గ్రస్తులకు గురువారం విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి.వ్యాధిగ్రస్తులకు 4 రోజులుగా పొత్తికడుపులో నొప్పి వాపుతో రావడంతో ఆసుపత్రిలో చేరగా చికిత్స కోసం కొన్ని పరీక్షలు నిర్వహించారు. అయితే ఇద్దరి గిరిజన వ్యక్తులకు పేగుబ్బరం వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.రోగి పేరు తాంగుల.నారాయణ.(40) కంద్రోమ్ గ్రామం దుంబ్రిగూడ మండలం.మరో వ్యక్తి కొర్ర.రమేష్ (37) బస్కీ గ్రామం అరకులోయ మండలం.వారికి పొత్తికడుపులో నొప్పి వాపుతో బాదపడుతుండే వారని,అరకులోయ ఏరియా ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ జనరల్ సర్జన్ డాక్టర్ లగుడు రాము అధ్యక్షతన 20 జనవరి 2026 తేదీన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారనీ ఆయన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ లో మత్తు వైద్యులు డా. అప్పారావు,స్టాఫ్ నర్స్ రాజకుమారి.అభిలాష, మసారయ్య, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జ=ుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హామీ



**పాడేరు , పెన్ పవర్, జనవరి 22:**గత 18 సంవత్సరాలుగా ఐటీడీఏ ఆశ్రమ, జిపిఎస్ పాఠశాలల్లో జ=ు (మీూ)లుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు ఐూజ 2026లో తమ పోస్టులను చూపించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించారు.

అడవి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేని పరిస్థితుల్లో గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం జీవితాలను అంకితం చేసి, తల్లిదండ్రుల మమకారాన్ని కూడా వదిలి సేవలందిస్తున్నామని జ=ులు తెలిపారు. సకాలంలో వేతనాలు అందకపోవడం, అధిక పని భారం, కుటుంబాలకు దూరంగా జీవించడం వంటి కష్టాల మధ్యన కూడా విద్యా వ్యవస్థకు నిబద్ధతతో సేవలందిస్తున్నామని పేర్కొన్నారు.

ఐూజ 2026లో ప్రస్తుతం పనిచేస్తున్న జ=ు (మీూ) పోస్టులను చూపించడం వల్ల తమ కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తమ భవిష్యత్తుకు మాత్రమే కాకుండా, తమపై ఆధారపడిన పిల్లలు, వృద్ధ తల్లిదండ్రుల జీవనానికి కూడా ప్రమాదంగా మారుతుందని తెలిపారు.

ాజు చీూ 30/2023 మరియు +ూమీూ చీూ 114 ప్రకారం ఇప్పటికే 209 మంది జ=ులకు సర్వీస్ రెగ్యులరైజేషన్ జరిగిందని, ఇంకా 287 మంది మిగిలి ఉండగా, పాడేరు ఐటిడిఏ పరిధిలో అర్హతలు కలిగిన 85 మంది జ=ులు క్రమబద్ధీకరణకు అర్హులుగా ఉన్నారని వివరించారు. కాబట్టి ఐూజ 2026 నుండి ప్రస్తుతం పనిచేస్తున్న జ=ు పోస్టులను మినహాయించి, 85 మంది జ=ులకు సర్వీస్ రెగ్యులరైజేషన్ చేసి, మిగిలిన 202 మందికి ఉద్యోగ భద్రత కల్పించాలని జ=ుల సంఘం విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గారు జ=ుల సమస్యను సానుకూలంగా పరిగణించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మాకవరం నల్లరాయి క్వారీ నిలుపుదల చేయాలి

**ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు కొర్ర డొంబ్రు డిమాండ్.**




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 22.**మాకవరం నల్లరాయి క్వారీ నిలుపుదల చెయ్యాలని గిరిజన సంఘం నాయకులు ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కొర్ర డోంబ్రు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాకవరం పంచాయతీ పరిధిలో నల్లరాయి క్వారీకు అనుమతులు రద్దు చేస్తూ పూర్తిగా నిలుపుదల చేయాలని, నాలుగు గ్రామాలలో భూములు నష్టపోతున్న రైతులు ముక్కి రామచందర్, కొర్ర గురు, కోడా విష్ణు, కొర్ర భగత్రం, కొర్ర గోపాలరావు, ముక్కి బలరాం, కొర్ర గోవర్ధన్ లు గురువారం నిరసన తెలుపుతూ పలు నినాదాలు చేశారు. మాకవరం పంచాయతీ పరిధిలోని నల్ల క్వారీ వల్ల మాకవరం, రామ్ పుట్టు, బీడు చంప, కేందుపుట్టు, అరబీరు, అలబీరు గ్రామ వ్యవసాయ భూముల పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని, సుమారు 200 ఎకరాల జీడి తోట పంట దిగుబడి రాక జీడి మామిడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది ఎకరాల వ్యవసాయ పంట భూములు దిగుబడులు నష్టానికి గురవుతూ తమ కుటుంబ పోషణకు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట నష్టం పరిహారం చెల్లిస్తామన్న సంబంధిత క్వారీ యాజమాన్యం నేటికీ పంట నష్టాలు చెల్లించటం లేదని, క్వారీ నుండి విడుదలయ్యే దుమ్ము ధూళి కణాల వల్ల చుట్టుపక్కల వ్యవసాయ భూములు బీడు భూములుగామారుతున్నాయి అన్నారు. గ్రామసభ ఏకపక్షంగా నిర్వహించి క్వారీ యాజమాన్యానికి లోబడి రెవిన్యూశాఖ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడంపై తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామసభ నిర్వహణలో సంబంధిత గ్రామ ప్రజలకు పిలవకుండా తహసిల్దార్, పంచాయతీ వీఆర్వో, వారి సిబ్బందితో నిర్వాహించి ఏకపక్ష తీర్మానం చేయడం దుర్మార్గమని ఖండించారు. ఈ నల్ల రాయి క్వారీ అనుమతులను తొలగించేందుకు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తక్షణమే స్పందించి నాలుగు గ్రామాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో తహసిల్దార్ కార్యాలయ ముట్టడికి వెనకాడబోమనీ హెచ్చరించారు . ఈ నిరసన కార్యక్రమంలో నాలుగు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ట్రైకర్ డైరెక్ట్ కూడ కృష్ణారావును పరామర్శించిన జనసేన నాయకులు



**చింతపల్లి/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 22:**అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్, పాడేరు నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కూడ కృష్ణారావును జనసేన పార్టీ నాయకులు పరామర్శించారు.జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, చింతపల్లి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు సుర్ల వీరేంద్ర కుమార్ పెదబరడ గ్రామానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో తిరిగి పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శలో పెదబరడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, పెదపూడి మధు, పీసా ఉపాధ్యక్షులు పొట్టుకూరి ధారబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ విజయగాథ వంతల వెంకట్







**పాడేరు, పెన్ పవర్, జనవరి 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగూడ మండలం గొందివలస గ్రామంలో ఉదయపు సూర్యకాంతి పడగానే పొలంలో అడుగుపెట్టే యువ రైతు వంతల వెంకట్. చిన్ననాటి నుంచే వ్యవసాయం అతని జీవితంలో భాగం. కుటుంబ సభ్యులతో కలిసి పొలాలకు వెళ్లడం, పొలం పనులు చేయడం, వారి ఊడుపులు ఊడవడం ఇవన్నీ అతనికి సహజమే. కానీ 20192020 వరకు అతను చూసిన వ్యవసాయం రసాయనాల మీద ఆధారపడిన వ్యవసాయం. ఖర్చులు పెరుగుతున్నాయి, నేల బలహీనమవుతోంది, ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో రావడం లేదు.

ఆ సమయంలో వచ్చిన మార్పే వెంకట్ జీవితానికి మలుపు. ూాజచీఖీ–=ఎూ ×జ=ాల సూచనలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పరిచయం అతనిలో కొత్త ఆలోచనను రేకెత్తించాయి. మొదట చీూవీ పద్ధతులతో ప్రయోగం చేశాడు. ఫలితాలు కనిపించాయి. "నేల బతికితే రైతు బతుకుతాడు" అన్న నమ్మకం అతనిలో బలపడింది. 2020 నుంచి పూర్తిగా ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించాడు.

రెండు ఎకరాల ఎర్ర నేలలో వర్షాధారం, బోర్‌వెల్ నీటితో పాటు 20 పశువుల పశుసంపదను వ్యవసాయంతో అనుసంధానం చేశాడు. బీజామృతంతో విత్తన శుద్ధి, ఘనద్రవ జీవామృతంతో నేలకు జీవం పోయడం, ప్రధాన పంటలతో పాటు అనుబంధ పంటలుఇలా అతని పొలం ఒక జీవ వైవిధ్య తోటగా మారింది. ఒకే పొలంలో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, నూనెగింజలు కలిసి 40+ రకాల మొక్కలు పెరుగుతుంటే, మిత్ర పురుగులు తిరిగి వచ్చాయి.

ావీణూ పద్ధతిలో ఒక్క కరీఫ్ సీజన్‌లోనే 30 రకాల విత్తనాలతో సాగు చేశాడు. కేవలం ₹1,500 పెట్టుబడితో ₹14,000 ఆదాయం రావడం అలాగే తన పొలం బాగా గుల్లబరడంతో అతనికి కొత్త ధైర్యాన్ని ఇచ్చింది. ఖరీఫ్, రబీ కాలాల్లో అమలు చేసిన ూ–గ్రేడ్ నమూనాలు మరింత ఆశ్చర్యం కలిగించాయిఖరీఫ్‌లో ₹8,500, రబీలో ₹8 ,000 నికర ఆదాయం. ఈ సంఖ్యలకన్నా అతనికి సంతోషం ఇచ్చింది నేలలో వచ్చిన మార్పుపొలంలో ఎక్కడ చూసిన ఎర్రలు కనిపించడమ్, తేమ శాతం పెరగడం, సారవంతత తిరిగి రావడం, పంట నాణ్యత మెరుగవడం.

మార్పు దశలో కలుపు సమస్య కొంతవరకు ఎదురైంది. పురుగులు, తెగుళ్లు కూడా కొద్దిగా కనిపించాయి. కానీ ప్రకృతి సమతుల్యత వాటిని అదుపులోకి తీసుకువచ్చింది. పెద్ద నష్టాలు లేకుండానే పంట నిలబడింది. వెంకట్ పండించిన పంటలు ముందుగా గ్రామంలోని రైతులకే చేరాయి. మిగిలినవి స్థానిక వారపు సంతలో అమ్ముడయ్యాయి. "మనమే పండించినది మనమే తినాలి" అన్న భావన అతని గ్రామంలో బలపడింది.

తన ఈ ప్రయాణానికి గుర్తింపుగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. రైతు సాధికార సంస్థ, సంజీవని, వాషన్ సంస్థలు అతని కృషిని ప్రశంసించాయి. కానీ అతనికి నిజమైన అవార్డుతన పొలాన్ని చూసి ప్రకృతి వ్యవసాయం వైపు ముందుకు వచ్చిన పది మంది రైతులు. వారిలో ఐదుగురు ఇప్పటికే అతనితో పాటు ఈ మార్గంలో నడుస్తున్నారు.

"ఖర్చు తగ్గింది, ఆదాయం పెరిగింది. నేల ఆరోగ్యం బాగుంది. కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నాను," అని వెంకట్ చెప్పే మాటల్లో ఆత్మవిశ్వాసం కనిపిస్తుంది. వ్యవసాయం ఇప్పుడు అతనికి కేవలం ఉపాధి కాదుగౌరవం, ఆరోగ్యం, భవిష్యత్ భద్రత.

భవిష్యత్తులో ఐదు ప్రధాన పంటల నుంచి పది ప్రధాన పంటల వరకు విస్తరించి, 20 రకాల జీవవైవిధ్య పంటలతో ూ+ గ్రేడ్ నమూనా సాధించాలన్నది అతని లక్ష్యం. "ఈ విధానం అద్భుతం. రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరిస్తే వ్యవసాయ సంక్షోభం నుంచి బయటపడవచ్చు," అని అతను గట్టిగా చెబుతాడు.

వంతల వెంకట్ కథఒక రైతు కథ మాత్రమే కాదు. నేలతో, ప్రకృతితో, జీవితంతో మళ్లీ కలిసిపోయిన ఒక తరం ఆశ.

కమ్యూనికేషన్ –=ఎూ.

## బంగ్లాదేశ్ జైలు నుంచి భారతీయ మత్స్యకారుల స్వదేశాగమనం ఖాయం



- జనవరి 29న స్వదేశానికి పంపేందుకు బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ నిర్ణయం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 22 :**బంగ్లాదేశ్ జైల్లో ఉన్న 23 మంది భారతీయ మత్స్యకారుల విడుదలకు సంబంధించిన అన్ని కీలక చర్యలు దాదాపు పూర్తయ్యాయి. ఈనెల జనవరి 29న మత్స్యకారులను సముద్ర మార్గం ద్వారా భారత్‌కు పంపించేందుకు బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ నిర్ణయం తీసుకున్నట్లు ఈస్ట్ కోస్ట్ మెకానైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వాసుపల్లి జానకి రామ్ తెలిపారు.గత సంవత్సరం అక్టోబర్ 22న బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అరెస్టు చేసిన 23 మంది భారతీయ మత్స్యకారుల విడుదలకు బంగ్లాదేశ్ కేంద్ర హోం శాఖ ఈనెల జనవరి 15న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. భారత్‌బంగ్లాదేశ్ మధ్య ఉన్న విదేశాంగ ఒప్పందం ప్రకారం జైళ్లలో ఉన్న మత్స్యకారుల పరస్పర మార్పిడి విధానం లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జానకి రామ్ వివరించారు.కేంద్ర హోం శాఖ నిర్ణయం మేరకు బంగ్లాదేశ్‌లోని బాగెరహాట్ జిల్లా కోర్టు జనవరి 19న మత్స్యకారులను విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే అంతర్జాతీయ ప్రక్రియ కావడంతో తదుపరి అధికారిక చర్యలకు 7 నుంచి 10 రోజులు సమయం పడుతుందని తెలిపారు. భారత విదేశాంగ శాఖ, బంగ్లాదేశ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ జైల్స్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అధికారుల సమన్వయంతోనే విడుదల ప్రక్రియ పూర్తవు తుందని చెప్పారు.ప్రస్తుతం బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 9 మంది మత్స్యకారుల తో పాటు పశ్చిమబెంగాల్‌కు చెందిన మరో 14 మందిని విడుదల చేసి జనవరి 29న భారత్‌కు పంపేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. బాగెరహాట్ కోర్టు ఉత్తర్వుల మేరకు మత్స్యకా రులను జైలు నుంచి విడుదల చేసి, మోంగ్లా పోర్టులో సీజ్ చేసి పోలీస్ కస్టడీలో ఉన్న ఫిషింగ్ బోట్ల ద్వారా సముద్ర మార్గంలో స్వదేశానికి తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఇదిలా ఉండగా, బాగెరహాట్ జైలు సూపరింటెం డెంట్ సహకారంతో సూరాడ అప్పలకొండ అనే మత్స్యకారుడికి కొడుకు పుట్టిన శుభవార్తను జైలులో ఉన్న మత్స్యకారుడికి తెలియజేసి, ఫోటోలు కూడా అందజేసినట్లు జానకిరామ్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ హై కమిషన్ ఆఫ్ ఇండియా కుల్నాలో విదేశాంగ శాఖ డిప్యూటీ హై కమిషనర్‌ను కలిసి, మత్స్యకారుల విడుద లకు సంబంధించిన కోస్ట్ గార్డ్ ఉత్తర్వులు, బాగెరహాట్ కోర్టు ఆదేశాలను అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం భారత హై కమిషన్‌కు బంగ్లాదేశ్ జైలు శాఖ నుంచి అధి కారిక సమాచారం ఇంకా అందలేదని, హోం మినిస్ట్రీ మరియు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిసన్స్ నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చిన వెంటనే మత్స్యకారులను స్వదేశానికి పంపేం దుకు అవసరమైన అన్ని చర్యలు పూర్తిస్థాయి లో చేపడతామని డిప్యూటీ హై కమిషనర్ హామీ ఇచ్చినట్లు జానకిరామ్ తెలిపారు.

## జనవరి 30న విజయవాడలో నిరుద్యోగ రణభేరి

- ఎన్నికల హామీలు అమలు చేయడంలో
- కూటమి ప్రభుత్వం విఫలం ఎ ఐవైఎఫ్
- నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి
- జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అచ్యుతరావు పిలుపు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 22 :**నిరుద్యోగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూట మి ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి నిరుద్యోగ యువతను మోసం చేసిందని అఖిల భారత యువజన సమాఖ్య ఎ ఐవైఎఫ్

జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అచ్యుతరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 'నిరుద్యోగ రణభేరి' గోడప త్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు నిరు ద్యోగులకు నెలకు రూ.3,000 భృతి, జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ లు ఇచ్చి నిరుద్యోగ ఓట్లతో గెలిచిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వా టిని పూర్తిగా పక్కనపెట్టిందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన ప్రచారం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. కొత్త ఉద్యోగాలు సృష్టించకపోగా, ఉన్న ఉద్యో గాలకూ భద్రత లేకుండా చేస్తున్నారని ఆరోపిం చారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గత రెండేళ్లలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయా లని డిమాండ్ చేశారు. అలాగే విశాఖపట్నానికి పెట్టుబడులు సునామీలా వస్తున్నాయంటూ ప్రచారం చేస్తున్న అధికార పార్టీ నేతలు, ఆ పెట్టు బడుల ద్వారా ఎంతమంది యువతకు ఉపాధి లభించిందో స్పష్టంగా చెప్పగలరా అని ప్రశ్నిం చారు.గ్రూప్–1, గ్రూప్–2 ఫలితాలను ప్రకటించు కోవచ్చని న్యాయస్థానం స్పష్టంగా చెప్పినా, ఏపీపీఎస్సీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఫలితాల ప్రకటనలో జాప్యం చేస్తూ నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.జనవరి 1 జాబ్ క్యాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి అమలు, బీసీ కార్పొరేషన్లకు హామీ ఇచ్చిన రూ.10 వేల కోట్ల నిధులు విడుదల, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ వంటి డి మాండ్లతో జనవరి 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద 'నిరుద్యోగ రణభేరి' నిర్వహిస్తున్నామ ని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కుల కోసం పోరాడాలని "కొలువులకై కొట్లాడుదాం రండి" అంటూ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎ ఐవైఎఫ్ జిల్లా అధ్య క్షుడు వై. రాంబాబు, సహాయ కార్యదర్శి కొమరం సందీప్, సమితి సభ్యులు మధు రెడ్డి, కెల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.




## కొఠారి పండన్న కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ వంపూరి గంగులయ్య





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 22:**ఓపిజేఆర్ ఉద్యమ నేతగా తన సహచరుడిగా పనిచేసిన కొఠారి పండన్న ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ జానపద కళలు & సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరి గంగులయ్య గురువారం పరామర్శించారు.జి.మాడుగుల మండలం సీరం పంచాయతీ పరిధిలోని సల్మరంగి గ్రామంలో పండన్న స్వగృహానికి వెళ్లిన గంగులయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా పండన్నతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఓపిజేఆర్ ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్న సమయంలో పండన్న తన సహచరుడిగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మరణం తీరని లోటు అని, ఒక మంచి సహచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు.పండన్న ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన కుటుంబానికి, గ్రామానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పండన్న కుటుంబానికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జి.మాడుగుల మండల అధ్యక్షులు మాసాడి భీమన్న,పిఎసిఎస్ అధ్యక్షులు పల్లె త్రిమూర్తులు, అప్పలకొండ బాబు, భాను ప్రసాద్, అర్జున్, ఈశ్వరరావు, ఎం. సత్యనారాయణ, అంగధరరావు, రవి తదితరులతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెందుర్తిఅగనంపూడి జోన్లపై ప్రత్యేక దృష్టి






**అభివృద్ధి ప్రకటనలకే పరిమితమా? అమలే కీలకం**

**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 22 :** విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో పెందుర్తి, అగనంపూడి జోన్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపడతామని నగర మేయర్, స్థానిక ఎమ్మెల్యే, కమిషనర్‌లు ప్రకటించడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. జోనల్ స్థాయి సమీక్ష సమావేశం ద్వారా సమస్యలను నేరుగా గుర్తించి పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలన్న ఉద్దేశం ప్రభుత్వ పరిపాలనా విధానంలో కొత్త దిశను సూచిస్తోంది.

పది జోన్ల పునర్వ్యవస్థీకరణ పరిపాలన సులభతరమా?

జీవీఎంసీని పది జోన్లుగా విభజించడం ద్వారా పరిపాలనను ప్రజలకు చేరువ చేయాలన్న లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ పునర్వ్యవస్థీకరణ వాస్తవంగా సేవల వేగాన్ని పెంచుతుందా? లేక మరో పరిపాలనా పొరగా మిగిలిపోతుందా? అన్నది రానున్న రోజుల్లో తేలాల్సి ఉంది. ప్రతినెలా జోనల్ సమీక్షలు నిర్వహిస్తామన్న హామీ అమలైతే మాత్రం ఇది సానుకూల మార్పుగా నిలుస్తుంది.

అభివృద్ధి అవసరాలు వాస్తవ పరిస్థితులు

పెందుర్తి, అగనంపూడి జోన్లలో 24/7 తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నది కార్పొరేటర్ల వ్యాఖ్యలతో స్పష్టమవుతోంది. ముఖ్యంగా విలీన గ్రామాలు, కొండవాలు అధికంగా ఉండటంతో పారిశుధ్య నిర్వహణ సవాలుగా మారింది.

ఎన్ఏడీ, పెందుర్తి, సింహాచలం, వేపగుంట బీఆర్‌టీఎస్ రోడ్ల పూర్తి అంశం ఏళ్లుగా చర్చల్లో ఉన్నదే. మళ్లీ అదే హామీలు వినిపించడం ప్రజల్లో సందేహాలను రేకెత్తిస్తోంది. అలాగే ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీకి అనేక శాఖల అనుమతులు అవసరం కావడంతో, సమన్వయం లేకపోతే పనులు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గ్రామకంఠాల్లో ఆస్తి పన్నుల విధింపు ద్వారా జీవీఎంసీ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందన్న వాదన ఒకవైపు ఉండగా, మరోవైపు మౌలిక సదుపాయాలు పూర్తిగా అందకముందే పన్నుల భారం పెంచడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశం ఉంది. ఈ విషయంలో సమతుల్య నిర్ణయాలు అవసరం.

కమిషనర్ సూచించినట్లుగా రాత్రి పారిశుధ్య పనులు, ఖాళీల భర్తీ, టిడ్కో గృహాల పూర్తి, డ్రైన్ల సర్వే వంటి అంశాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలైతేనే ఈ సమావేశానికి అర్థం ఉంటుంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే, ప్రకటనలు ఎక్కువపనులు తక్కువ అన్న విమర్శలకు ఆస్కారం లేకుండా అధికారులు ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది.

పెందుర్తి, అగనంపూడి జోన్లపై నిర్వహించిన జోనల్ స్థాయి సమీక్ష సమావేశం రాజకీయ, పరిపాలనా సమన్వయానికి మంచి వేదికగా నిలిచింది. అయితే ప్రజలు ఆశిస్తున్నది కొత్త ప్రకటనలు కాదు, కనిపించే మార్పు. రానున్న నెలల్లో ఈ ప్రత్యేక కార్యాచరణ ఎంతవరకు ఫలిస్తుందన్నదే ఈ సమావేశ విజయాన్ని నిర్ణయించనుంది.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు ని పరామర్శించిన :కెజియా రాణి,

అల్లూరి జిల్లా బిజెపి మహిళా మోర్చాఅధ్యక్షురాలు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 22:-** భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కెజియారాణి,నియమితులైన ఆమె గత కొన్నినెలలుగా అనారోగ్యంతోబాధపడుతూ శస్త్ర చికిత్స (ఓపెన్ హార్ట్ సర్జరీ) చేయించుకుని,పెదబరడలో ఉన్న బిజెపి నాయకుడు, ట్రైకార్ డైరెక్టర్ అయిన కూడా కృష్ణారావు ను పరామర్శించేందుకు బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, ఇతర నాయకులతో కలిసి చింతపల్లి మండలం పెదబరడ చేరుకుని కూడా కృష్ణారావును పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకుని త్వరగా కోలుకుని మునుపటి వలె ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తనను గుర్తించి అల్లూరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గా నియమించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. బిజెపి లో మహిళలకు సముచితమైన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. మహిళల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు కూటమి ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తున్నాయి అని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి: సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అశోక్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 22:**మహిళలు కుట్టు మిషన్ల ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబానికి ఆదారంగా నిలవాలని సీలేరు సీఆర్పీఎఫ్ బీ42 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టి. అశోక్ అన్నారు.గురువారం సివిక్స్ యాక్షన్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మధ్యతరగతి పేద మహిళలను గుర్తించి 22 మందికి కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ బలగాల లక్ష్యం ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడమే కాకుండా మారుమూల ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సేవా కార్యక్రమాలు నిర్వహించడమేనన్నారు.ఇందులో భాగంగా పేద మహిళలకు నెలరోజుల పాటు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి నైపుణ్యం సాధించిన అనంతరం వారికి కుట్టు మిషన్లను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఉపాధి పొందడంతో పాటు కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అశోక్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నారాయణరావు, ఉపసర్పంచ్ వల్లి ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ త్రినాథ్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శీతాకాలం వాతావరణం వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండండి.

తాజంగి వైద్యాధికారిని డాక్టర్ భవాని



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 22:-** శీతాకాలం వాతావరణం వలన వచ్చే వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్. భవాని అన్నారు. గురువారం తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శీతాకాలం కారణంగా ప్రస్తుతం మన్య ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి పొగ మంచు దట్టంగా కురుస్తుండడంతో శ్వాస కోస, ఉదర సంబంధ వ్యాధులతోపాటు చర్మవ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. శీతాకాలం వాతావరణం వలన చర్మం పొడిబారి పోయే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్ని దుస్తులు ధరించాలని సూచించారు. అదే క్రమంలో ఇతర కాలాల్లో ప్రతిరోజు తీసుకున్న త్రాగునీటి కంటే ఈ వాతావరణంలో మరింత అధికంగా త్రాగునీరు తీసుకోవాలని రోగులకు ఆమె సూచించారు. అదే క్రమంలో రక్త పోటు, మధుమేహం, రక్తహీనత, ఒళ్ళు నొప్పులు తదితర సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఈ సందర్భంగా ఆమె వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తాం.



- మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి,ప్రభుత్వ విప్,తోయక జగదీశ్వరి. అన్నారు.

**గుమ్మలక్ష్మీపురం జనవరి 22 పెన్ పవర్.**గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి పంచాయతీ,కుశ గ్రామంలో కుశలోయ జలపాతలను గురువారం నాడు జిల్లా కలెక్టర్.ప్రభాకర్ రెడ్డి,ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.ఘనంగా ప్రారంభించారు.ఈ మేరకు కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు.ప్రకృతివడిలో ఒదిగి ఉన్న కుసలోయ జలపాతాలను వీక్షించడానికి రెండు కళ్ళు చాలవని ఇంతటి ప్రకృతి ఒడిలో కొండల నడిమధ్య నుండి గలగల పారే చక్కటి జలపాతాలను చూస్తే మనసుకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు.ప్రకృతి జలపాతాల మధ్య స్వయంభు శివలింగం వెలిసి ఉండడం మరింత అద్భుతం కుస లోయ వాటర్ ఫాల్స్ ను స్వయంగా గ్రామస్తులంతా జీరో బడ్జెట్ తో ఇంత చక్కగా తీర్చిదిద్దిన గ్రామస్తులందరికీ నా అభినందనలు అని గ్రామస్తులను ప్రశంసించారు.వాటర్ ఫాల్స్ ను మరింత అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేటట్లు నా వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. అనంతరం కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్.తోక జగదీశ్వరి మాట్లాడుతూ.మన్యంను అభివృద్ధి చేయడంలో కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ముందంజలో ఉన్నారని.కుశ లోయ జలపాతాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియజేస్తానని ఎమ్మెల్యే అన్నారు.మన్యం అందాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తున్న కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి గారికి మనందరం ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని అలాగే ఆయన ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రశంసాలు పత్రం అందుకున్న ప్రత్యేకమైన వ్యక్తిని మరొక్కసారి ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం మండల తాసిల్దార్ ఎన్ శేఖర్,కుశ గ్రామ సర్పంచ్ నిమ్మక కోసమ్మ,గ్రంథాలయ చైర్మన్ దొంకాడ రామకృష్ణ,మాజీ బిజెపి జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,మాజీ ఎంపీపీ లక్ష్మణరావు,దత్తి లక్ష్మణరావు,యూత్ లీడర్ నిమ్మక సీతారాం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరసవల్లి వేడుకలను దిగ్విజయం చేయండి అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు దిశానిర్దేశం



- రాష్ట్ర పండుగగా రథసప్తమి.. పటిష్టంగా భద్రత, వసతులు
- క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పరిశీలన.. అధికారులకు కితాబు

**శ్రీకాకుళం,స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్.. జనవరి 22:**

అరసవల్లి సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఈ నెల 25న జరిగే రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రథసప్తమిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో, ఈ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఆయన అరసవల్లి దేవస్థానాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు.

భక్తులకు సత్వర, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి సూచించారు. మంచినీరు, మజ్జిగ, ఉచిత లడ్డూ ప్రసాద పంపిణీ, విద్యుత్, పారిశుధ్యం విషయంలో ఎక్కడా చిన్న లోటు కూడా రానీయవద్దని, ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దేవస్థానంలోని అన్ని సెక్టార్లను కలియ తిరిగిన మంత్రి, టికెట్ల విక్రయ కేంద్రాల గురించి భక్తులకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి 250 కి పైగా కెమెరాలతో జరుగుతున్న భద్రత పర్యవేక్షణను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయా బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు.



ఏర్పాట్లపై సంతృప్తి..

గతంతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మెరుగ్గా ఉన్నాయని మంత్రి అధికారులకు కితాబిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ, విద్యుత్, పురపాలక శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండి, భక్తుల సేవలలో నిమగ్నం కావాలని కోరారు. ఈసారి ఉత్సవాల నిర్వహణలో నిర్వహణ నియమావళి పక్కాగా అమలు చేస్తున్నామని, భవిష్యత్తులోనూ ఇదే ఒరవడిని కొనసాగించాలని మంత్రి అధికారులకు సూచించారు. వ్యవస్థీకృతమైన ఈ విధానం వల్ల భక్తులకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవోలు, మిగిలిన యంత్రాంగంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# టీ20 వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్.. భారత్‌లో ఆడేందుకు నిరాకరణ

- భారత్‌లో ఆడేది లేదంటూ టీ20 వరల్డ్ కప్ నుంచి వైదొలిగిన బంగ్లాదేశ్
- భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన బంగ్లా ప్రభుత్వం
- వేదిక మార్పు విజ్ఞప్తిని తిరస్కరించిన ఐసీసీ.. బంగ్లా స్థానంలో స్కాట్లాండ్
- ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో ఆడకూడదని బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్‌లో జరిగే మ్యాచ్‌లు ఆడేందుకు తమ జట్టు నిరాకరిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (దీజదీ) స్పష్టం చేసింది. భద్రతాపరమైన ఆందోళనలు, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకుంటున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది.తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. జనవరి 21న జరిగిన బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించిన ఐసీసీ, భారత్‌లో భద్రతా సమస్యలు లేవని, షెడ్యూల్‌ను మార్చడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్‌కు ఒక రోజు గడువు ఇవ్వగా, బీసీబీ ఆ ప్రతిపాదనను కూడా తోసిపుచ్చింది.

ఈ పరిణామాల నేపథ్యంలో ఢాకాలో బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం, క్రీడా సలహాదారు అసిఫ్ నజ్రుల్, ఆటగాళ్లు లిట్టన్ దాస్, నజ్ముల్ హొస్సేన్ షాంటో తదితరులతో సమావేశమయ్యారు. ప్రపంచకప్ ఆడాలనే ఆసక్తి ఆటగాళ్లకు ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్ణయానికే కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. “మేం ఐసీసీతో చర్చలు కొనసాగిస్తాం, మా పోరాటం ఆపబోం“ అని బీసీబీ అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు.గతంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించినప్పటి నుంచి ఇరు దేశాల క్రికెట్ బోర్డుల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజా వివాదం దానికి కొనసాగింపుగా భావిస్తున్నారు. టోర్నీ నుంచి తప్పుకున్నా 2022 ఐసీసీ ఒప్పందం ప్రకారం ఆర్థికంగా ఎలాంటి నష్టం ఉండదని బీసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు గ్రూప్-సిలో ఇంగ్లండ్, వెస్టిండీస్ వంటి జట్లతో బంగ్లాదేశ్ బదులు స్కాట్లాండ్ తలపడనుంది.

# రోహిత్ శర్మకు అరుదైన గౌరవం.. యూనివర్సిటీ నుంచి హిట్ మ్యాన్‌కు డాక్టరేట్





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన గౌరవం అందుకోనున్నాడు. అజీంక్య డివై పాటిల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ (డి.లిట్.) అందుకోనున్నారు. శనివారం (జనవరి 24) జరిగే 10వ స్నాతకోత్సవ కార్యక్రమంలో రోహిత్ శర్మకు ఈ సన్మానం జరగనుంది. రోహిత్ క్రీడల్లో చేసిన అసమానమైన కృషికి.. అదేవిధంగా చాలా మందికి స్ఫూర్తినిచ్చిన కారణంగా డాక్టరేట్ గౌరవంతో సత్కరించనున్నారు. అభిమానులు క్రికెట్‌లో ‘హిట్‌మ్యాన్‘ గా పిలుచుకునే రోహిత్ కు ఇది అతని కెరీర్ లో ఒక గొప్ప గౌరవంగా నిలిచిపోనుంది.

**బోటు ప్రయాణ టిక్కెట్లు**

ఈ వేడుకకు విశ్వవిద్యాలయ అధ్యక్షుడు.. ఛాన్సలర్ డాక్టర్ అజీంక్య డి.వై. పాటిల్ అధ్యక్షత వహిస్తారు. ఈ వేడుక స్టార్‌లతో నిండి ఉంటుందని.. రోహిత్ ప్రధాన ఆకర్షణగా ఉంటారని ప్రకటించింది. రోహిత్ శర్మ ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ లో ఒకటే ఫార్మాట్ లో ఆడుతున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ గెలిచినా తర్వాత రోహిత్ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2025లో ఇంగ్లాండ్ సిరీస్ కు ముందు టెస్ట్ సిరీస్ కు కూడా గుడ్ బై చెప్పాడు. వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్న హిట్ మ్యాన్ 2027 వన్డే వరల్డ్ కప్ తర్వాత క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తన కెరీర్‌లో 67 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 4,301 రన్స్ చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 ఫిఫ్టీలు ఉన్నాయి. 2013లో ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌పై టెస్టు అరంగేట్రం చేసిన అతను గతేడాది మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాపై చివరి మ్యాచ్ ఆడాడు. ఆస్ట్రేలియాతో గత వరల్డ్ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో ఇండియాను నడిపించిన రోహిత్ 24 టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇందులో ఇండియా 12 మ్యాచ్‌ల్లో నెగ్గి తొమ్మిదింట్లో ఓడింది. మూడు డ్రాగా ముగిశాయి. గతేడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తర్వాత షార్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకున్న రోహిత్.. ఇకపై కేవలం వన్డే ఫార్మాట్‌లోనే ఇండియాకు ఆడనున్నాడు. 159 టీ20 మ్యాచ్ ల్లో రోహిత్ 4231 పరుగులు చేశాడు. కెప్టెన్ గా ఇండియాకు 2024 టీ20 వరల్డ్ కప్ అందించాడు. వన్డే ఫార్మాట్ లో జరిగిన 2025 ఛాంపియన్స్ ట్రోఫీ అందించి ఏడాదిలోనే ఇండియాకు రెండు ఐసీసీ టైటిల్స్ అందించిన కెప్టెన్ గా నిలిచాడు. 2023 లో టీమిండియా వన్డే వరల్డ్ కప్ తో పాటు టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కు చేరుకుంది. బ్యాటర్ గా 282 వన్డేలాడిన రోహిత్ 11577 పరుగులు చేశాడు.

# గిల్ టైమ్ బాగోలేదు.. రెండో బంతికే టీమిండియా కెప్టెన్ డకౌట్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ కు ప్రస్తుతం బ్యాడ్ లక్ నడుస్తోంది. గత ఏడాది ఇండియా టెస్ట్, వన్డే కెప్టెన్సీ గిల్ కు అప్పగించడంతో పాటు టీ20ల్లో వైస్ కెప్టెన్ గా ప్రకటించారు. ఒక్కసారిగా గిల్ ఆల్ ఫార్మాట్ కెప్టెన్ గా కితాబులందుకున్నాడు. అయితే ఆసియా కప్ నుంచి గిల్ కు బ్యాడ్ టైమ్ స్టార్ట్ అయింది. ఆసియా కప్ లో పేలవ ప్రదర్శన చేసిన తర్వాత కెప్టెన్ గా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సిరీస్ లో కెప్టెన్ గా, బ్యాట్స్‌మన్ గా ఫెయిలయ్యాడు. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ తర్వాత ఇండియా టీ20 జట్టులో స్థానం కోల్పోయాడు. స్వదేశంలో జరగబోయే టీ20 వరల్డ్ కప్ కు ఫామ్ లేని కారణంగా గిల్ ఎంపిక కాలేదు. 2026 లోనూ గిల్ కు మంచి ఆరంభం రాలేదనే చెప్పాలి. గిల్ కెప్టెన్సీలో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా సొంతగడ్డపై 1-2 తేడాతో వన్డే సిరీస్ కోల్పోయింది. వరల్డ్ కప్ లో చోటు కోల్పోయిన గిల్ రంజీ ట్రోఫీ ఆడాలని నిర్ణయించుకున్నాడు. గురువారం (జనవరి 22) సౌరాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్ లో బరిలోకి దిగాడు. తొలి ఇన్నింగ్స్ లో గిల్ డకౌటయ్యాడు. నేహాల్ వధేరా ఔటైన తర్వాత క్రీజ్ లోకి వచ్చిన గిల్ ఎదుర్కొన్న రెండో బంతికే పెవిలియన్ బాట పట్టాడు. పార్ద్ బట్ బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఫామ్ కోసం రంజీ బాట పట్టిన గిల్.. డొమెస్టిక్ క్రికెట్ లోనూ ఈ టీమిండియాకు నిరాశే ఎదురైంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 172 పరుగులకు ఆలౌటైంది. గోహిల్ ఒక్కడే 82 పరుగులు చేసి సగానికి పైగా పరుగులు చేశాడు. ప్రేరక్ మన్ కండ్ 32 పరుగులు చేసి రాణించాడు. వీరిద్దరూ తప్పితే మిగిలిన వారు తక్కువ స్కోర్ కే ఔటయ్యారు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ ఏకంగా 6 వికెట్లు తీసుకొని అదరగొట్టాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పంజాబ్ కూడా బ్యాటింగ్ లో ఘోరంగా విఫలమైంది. ప్రస్తుతం 8 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. సౌరాష్ట్ర బౌలర్లలో పార్ద్ బట్ నాలుగు వికెట్లు తీసుకొని రాణించాడు.

# మహేష్ బిజినెస్ స్కెచ్ అదుర్స్!



మల్టీప్లెక్స్ చైన్‌ని విస్తరిస్తున్న సూపర్‌స్టార్ మహేష్ బిజినెస్ స్కెచ్ అదుర్స్ అంటున్నారు ఫ్యాన్స్. ఓ పక్క సినిమాలు చేస్తూనే మరో పక్క మల్టీప్లెక్స్ బిజినెస్‌ని మహేష్ పరుగులు పెట్టిస్తున్నారు. ఏషియన్ ఫిలింస్ అధినేత సునీల్ నారంగ్‌తో కలిసి ఏఎంబీ బ్రాండ్‌ని క్రియేట్ చేసిన ఆయన దీనిని దేశ వ్యాప్తంగా విస్తరించే ప్లాన్‌ని అమలు చేసే పనిలో ఉన్నాడు. స్టార్ హీరోలు అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, రవితేజ ఒక్కో మల్టీప్లెక్స్ థియేటర్లతో సరిపెట్టుకుంటే మహేస్ మాత్రం భారీ చైన్ సిస్టమ్‌ని క్రియేట్ చేయబోతున్నాడు. తొలి ప్రయత్నంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏరియాలో ఏఎంబీ సినిమాలు పేరుతో తొలి మల్టీప్లెక్స్‌ని ప్రారంభించారు. ప్రస్తుతం అది ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉండటం, లగ్జరీ జనావాసాల మధ్య ఉండటంతో దీనికి ప్రేక్షకుల తాకిడి విపరీతంగా ఉంటోంది. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఇక్కడ పలు బ్రాండ్‌లకు సంబంధించిన రెస్టారెంట్స్, క్లాతింగ్ షోరూమ్స్ వంటి వివిధ మినీ షోరూమ్స్ ఉండటంతో వీకెండ్స్‌లో ప్రేక్షకులు అధిక సంఖ్యలో ఇక్కడికి విచ్చేస్తున్నారు. దీంతో సిటీలో మరిన్ని మల్టీప్లెక్స్‌లకు శ్రీకారం చుట్టాలని ప్లాన్ చేసిన మహేష్ ఇప్పటికే హకీంపేట్, ,ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లలో రెండు థియేటర్లని మొదలు పెట్టాడు. ప్రస్తుతం కన్‌స్ట్రక్షన్ దశలో ఉన్న ఈ మల్టీప్లెక్స్ థీయేటర్స్ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. సిటీలో మరిన్ని మల్టీప్లెక్స్‌లని సునీల్ నారంగ్‌తో కలిసి ప్లాన్ చేస్తున్న మహేష్ బెంగళూరులోనూ కపాలి థియేటర్ ప్రాంగణంలో ఏఎంబీ సినిమాస్ కపాలి థియేటర్ ని జనవరి 16న లాంఛనంగా ప్రారంభించిన విషం తెలిసిందే. ఇదే తరమాలో చెన్నైలోనూ భారీ స్థాయిలో మల్టీప్లెక్స్‌లకు శ్రీకారం చుట్టబోతున్నారట. దానితో పాటు గోవాకు కూడా తన మల్టీప్లెక్స్ థియేటర్ల చైన్‌ని విస్తరించే పనిలో ఉన్నట్టుగా టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 3డీ స్క్రీన్స్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో పాటు ఐమ్యాక్స్ టెక్నాలజీ థియేటర్లని కూడా అందుబాటులోకి తీసుకురానున్నారట. ఇదిలా ఉంటే మహేష్ ప్రస్తుతం జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ -వారణాసి-లో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మరో ఏడు నెలలు పూర్తయితే షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. మిగిలిందిక వీఎఫ్ ఎక్స్ వర్క్.. దానికి ఎక్కువ టైమ్ పడుతుంది కాబట్టి ఈ భారీ పాన్ వరల్డ్ మూవీని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టుగా టీమ్ ప్రకటించింది. అయితే సినిమా రిలీజ్ వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో టీమ్ క్లారిటీ ఇచ్చింది. 2027లో పక్కాగా వస్తామని ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది. అయితే మార్చిలో వచ్చే అవకాశాలు ఉన్నాయని కొంత మంది అంటుంటే ఏప్రిల్ ఫస్ట్ వీక్‌లో వచ్చే అవకాశాలు ఉన్నాయని మరికొంత మంది అంటున్నారు.



ఫాతిమా సనా షేక్ ఉల్లాసభరితమైన ఫోటోను పంచుకున్నారు



కావ్య థాపర్ టాలీవుడ్ & కోలీవుడ్ గ్లామర్ క్వీన్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At FLAT NO. 31, RAJEEV NAGAR, VISAKHA A COLONY, NEAR JAMATHOTA, KILLIPALEM PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. "PEN POWER" vide PRGI Registration No. "APTEL/25/A4918" Editor: GANTYADA APPARAO. e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. Editor GANTYADA APPARAO.e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965